




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 224 | కర్నూలు | శుక్రవారం సెప్టెంబర్ 12 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# నేపాల్ నుంచి విశాఖ చేరుకున్న ప్రత్యేక విమానం

**విమానాశ్రయంలో స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు**

**రెండురోజులుగా వారిని రప్పించే ఏర్పాట్లలో లోకేశ్**

**మంత్రుల పనితీరును అభినందించిన సిఎం చంద్రబాబు**





విశాఖపట్టణం/అమరావతి, సెప్టెంబర్11 మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏపీ వాసులు నేపాల్ నుంచి విశాఖ చేరుకున్నారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ప్రత్యేక విమానంలో 145 మంది ఖాట్మండ్ విమానాశ్రయం నుంచి విశాఖ చేరుకున్నారు. వీరిలో ఉత్తరాంధ్రకు చెందిన వారు 105 మంది కాగా, ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాలకు చెందిన 40 మంది ఉన్నారు. అనంతరం ప్రత్యేక విమానం విశాఖ నుంచి రేణిగుంట బయల్దేరింది. కూటమి ప్రభుత్వం ఏపీ వాసులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేసింది. ప్రత్యేక బస్సులు, కార్లలో గమ్యస్థానాలకు చేర్చనున్నారు. విశాఖ విమానాశ్రయంలో ఏపీ వాసులకు.. ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, అతిథి గజపతిరావు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, కోళ్ల లలిత కుమారి, కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పలువురు అధికారులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై రెండు రోజులుగా ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేశ్ పర్యవేక్షించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి సహచర మంత్రులు వంగలపూడి అనిత, కందుల దుర్గేష్‌తో కలిసి అధికారులతో వివిధ అంశాలపై చర్చించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందుకు తగిన ఏర్పాట్లు- చేయాలని లోకేశ్ ఆదేశించారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ప్రత్యేక విమానం ఇప్పటికే కాఠ్‌మాండూ చేరుకుంది. ఆ విమానంలో అక్కడ చిక్కుకున్న వారు బయలుదేరారు. కూటమి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా విమానాశ్రయాలకు వెళ్లి రాష్ట్ర వాసులకు స్వాగతం పలకాలని మంత్రి లోకేశ్ సూచించారు. విశాఖ, తిరుపతి చేరుకున్న యాత్రికులను వారి స్వస్థలాలకు చేర్చే బాధ్యతను కూటమి ఎమ్మెల్యేలకు అప్పగించారు. వాహనాలు, ఇతర సదుపాయాలను సమకూర్చాలని మంత్రి ఆదేశించారు. ఇకపోతే నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజలను రక్షించే పని విజయవంతంగా పూర్తయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. వారిని.. వారి కుటుంబాలతో క్షేమంగా కలిపారని తెలిసి సంతోషంగా ఉందన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నారా లోకేశ్ నేతృత్వంలో మంత్రులు అనిత, దుర్గేష్‌లతో కూడిన బృందం ఆర్టీజీఎస్ కేంద్రంగా ఏపీ భవన్‌ను సమన్వయం చేస్తూ చేసిన కృషిని అభినందించారు. మన ప్రజలు సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడటంలో వారి అవిశ్రాంత ప్రయత్నాలు, సత్వర స్పందన ప్రశంసనీయమన్నారు.

# 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

**అక్కడి ప్రజల్లో సర్వత్రా ఆసక్తి**

**ఎలాంటి హామీలు ఇస్తారన్న ఉత్కంఠ**

న్యూఢిల్లీ, సెప్టెంబర్11 ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 13న కల్లోలిత మణిపూర్‌ను సందర్శించనున్నారు. విదేశాలకు వెళుతున్న మోడీ మణిపూర్ మాత్రం వెళ్లడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న వేళ ఆయన మణిపూర్ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి స్వాంతన కలిగించే అవకాశం ఉంది. బ్రిటిష్ వలసవాలకులు మణిపూర్‌ను కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలుగా విభజించి ఆ రెండిటిని వేర్వేరు పరిపాలనా వ్యవస్థల కింద ఉంచారు. ఈ వేర్పాటు- కొండ ప్రాంతాలలో అధికంగా ఉండే కుకీజోలు, మైదాన ప్రాంతాలలో సంపూర్ణ ప్రాబల్యమున్న మెయితీల మధ్య వైమనస్యతను సృష్టించింది. అది క్రమంగా తీవ్రతను సంతరించుకుని ఇప్పటికీ వైషమ్యాలను రగుల్కొలు పుతోంది. కొండ ప్రాంతాలలో ఉండే కుకీజోలు, ఇంకా నాగాలు మొదలైన



తెగలవారు రాష్ట్ర జనాభాలో 47 శాతంగా ఉన్నారు. అయితే వీరి అధీనంలో విస్తారమైన భూములు ఉన్నాయి. మైదాన ప్రాంతాలలో ఉండే మెయితీలు రాష్ట్ర జనాభాలో 53 శాతంగా ఉన్నారు వీరికి భూ వసతి తక్కువే అయినప్పటికీ మొదటి నుంచీ రాజకీయ అధికారం చెలాయిస్తున్న సామాజిక వర్గమిది. భూమి హక్కులతో పాటు- రాజకీయ అధికారంలో అసమ ప్రాతినిధ్యం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వాలు అనుసరించిన విధానాలతో ఆ ఘర్షణలు విషమించాయి. రాష్ట్ర రాజకీయాలపై పెత్తనం చెలాయిస్తున్న మెయితీలు తమకు షెడ్యూల్డ్ తెగ హోదా సాధించుకునేందుకు పూనుకున్నారు. తద్వారా కొండ ప్రాంతాలలోని భూములను తమ ఆర్థిక బలంతో కైవసం చేసుకోవచ్చనేది వారి ఆలోచన. మణిపూర్ హైకోర్టు 2023 ఏప్రిల్ 14న మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వాలని ఆనాడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వానికి సూచించింది. మెయితీలకు ఎస్టీ హోదా లభిస్తే కొండ ప్రాంతాల భూములు సమస్తమూ వారి అధీనమవుతాయని తమకు మనుగడే కష్టమవుతుందని కుకీలు ఆందోళనకు గురయ్యారు.

# మంత్రి లోకేశ్ చొరవ

**నేపాల్ నుంచి ప్రత్యేక విమానం**



అమరావతి, సెప్టెంబర్11 మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏపీ వాసులు నేపాల్‌లోని కాఠ్మాండూ విమానాశ్రయం నుంచి రాష్ట్రానికి బయల్దేరారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ప్రత్యేక విమానంలో 144 మంది పయనమయ్యారు. కాఠ్‌మాండూ నుంచి ప్రత్యేక విమానం మొదటగా విశాఖపట్నం విమానాశ్రయానికి, ఆ తర్వాత తిరుపతి విమానాశ్రయానికి చేరుకోనుంది. విశాఖకు 104 మంది, తిరుపతికి 40 మంది రానున్నారు. కూటమి ప్రభుత్వం ఏపీ వాసులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేసింది. విశాఖ, తిరుపతి విమానాశ్రయాల్లో తెలుగువారికి స్వాగతం పలికేందుకు కూటమి ఎమ్మెల్యేలు, అధికారులు సిద్ధంగా ఉన్నారు. ఆయా విమానాశ్రయాల నుంచి వారి స్వస్థలాలకు చేర్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు- చేసింది. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై రెండు రోజులుగా ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేశ్ పర్యవేక్షించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాల కలెక్టర్ల బదిలీ

**పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ నియామకం**

అమరావతి, సెప్టెంబర్11(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మళ్లీ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాల కలెక్టర్లను బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌గా ప్రభాకర్‌రెడ్డి, విజయనగరం కలెక్టర్‌గా రామసుందర్ రెడ్డి నియమితులయ్యారు. తూర్పుగోదావరి- కీర్తి చేకూరి, గుంటూరు- తమీమ్ అన్సారియా, పల్నాడు - కృతిక శుక్లా, బాపట్ల - వినోద్‌కుమార్, ప్రకాశం -




రాజాబాబు, నెల్లూరు -హిమాంశు శుక్లా, అన్నమయ్య జిల్లా- నిషాంత్‌కుమార్, కర్నూలు- సిరి, సత్యసాయి జిల్లా- శ్యామ్ ప్రసాద్, అనంతపురం జిల్లా కలెక్టర్‌గా ఆనంద్ నియమితుల య్యారు. ఈసారి 12 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు సోమవారం అంటే.. ఆగస్టు 8వ తేదీన రాష్ట్రంలోని 11 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మూడ్రోజుల వ్యవధిలోనే మరోమారు ఐఏఎస్ అధికారులను బదిలీ చేయడం గమనార్హం. అయితే ఈసారి ఈ బదిలీ పక్రియలో పలు జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించింది.

# ఓట్ చోరీపై అణుబంబులాంటి ఆధారాలు

**పునరుద్ఘాటించిన కాంగ్రెస్ నేత రాహుల్**

లక్నో, సెప్టెంబర్11(ఆర్ఎన్ఎ): ఓట్ చోరీ గురించి త్వరలో 'అణుబాంబు లాంటి ఆధారాలు' వెల్లడిస్తానని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. బిజెపి ఓట్ చోరీకి పాల్పడుతుందని పునరుద్ఘాటించారు. ఓట్ చోరీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సాక్ష్యాధారాలను వెల్లడించానని, భవిష్యత్తులో ' హైడ్రోజన్ బాంబ్ వంటి ఆధారాలు బయటపెడతానని అన్నారు. తన నియోజకవర్గం రారుబరేలీలో రెండు రోజుల పర్యటన కోసం రాహుల్‌గాంధీ ఉత్తరప్రదేశ్ చేరుకున్న సంగతి తెలిసిందే. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ- (దిషా) సమావేశానికి అధ్యక్షత వహించారు. కలెక్టరేట్‌లోని బచత్ భవన్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్ఐఆర్) గురించి మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటక మరియు హర్యానాలో ఎన్నికలు దోచుకోబడ్డాయి. అధికారికంగా మరియు వ్రాతపూర్వకంగా నమోదు చేయబడిన సాక్ష్యాలను సమర్పించానని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంచలన, ఎక్సిఎ÷-లోజివ్ ప్రూఫ్ వెల్లడించనున్నామని అన్నారు. ఓట్ చోర్, గద్దిచోర్ అనే నినాదం దేశవ్యాప్తంగా వినిపిస్తోందని అన్నారు. రాష్ట్రాల్లో ఓట్లు- దొంగిలించబడి ప్రభుత్వాలు ఏర్పడు తున్నాయన్నది వాస్తవమని, వాటికి మీకు రుజువు ఇస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. హైడ్రోజన్ బాంబు పేలినపుడు, మొత్తం తుడిచిపెట్టు-కుపోతుందని, ఇప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని బిజెపి నేతలనుద్దేశించి ఎద్దేవా చేశారు.



# గవర్నర్ పదవి నుంచి వైదొలిగిన సీపీ రాధాకృష్ణన్..

**నేడు ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం**

మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సీపీ రాధాకృష్ణన్ వైదొలిగారు. ఇటీవలే జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఆయన గెలుపొందిన విషయం తెలిసిందే. ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో మహా గవర్నర్ పదవి నుంచి వైదొలిగారు. గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర



గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది. భారత 15వ ఉప రాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఎన్నికలో ఆయనకు 452 ఓట్లు రాగా, విపక్షానికి చెందిన ఆయన ప్రత్యర్థి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు లభించాయి. 152 ఓట్ల తేడాతో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ విజయం సాధించారు. ఈ నేపథ్యల శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో రాధాకృష్ణన్ చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఆర్ఎస్ఎస్, జన్‌సంఘ్ లాంటి సంస్థలతో 16 ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా, ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జార్ఖండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు.

# యూరియా పంపిణీపై వైకాపా అసత్య ప్రచారం

**మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు**

**వైకాపాకు కాలం చెల్లిందన్న మంత్రులు**

అమరావతి, సెప్టెంబర్11(ఆర్ఎన్ఎ): యూరియా పంపిణీపై వైకాపా నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. కావాలనే అసత్యాలు ప్రచారం చేస్తూ రైతుల్లో గందరగోళం సృష్టిస్తున్నారని అన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా పంపిణీలో అవినీతి జరిగిందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. రూ.250 కోట్ల అవినీతి జరిగిందని అసత్యాలు చెబుతున్నారు. రూ.300 బస్తాను.. రూ.500కు విక్రయిస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లో యూరియా బస్తాపై అదనంగా ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. గుడిపల్లెలో యూరియా పంపిణీలో సమస్య ఉందని



రాశారు. గుడిపల్లెకు వెళ్దాం.. రైతులనే అడుగుదాం. ప్రస్తుతం ఎక్కడా యూరియా పంపిణీలో సమస్య లేదని అచ్చెన్నాయుడు వివరించారు. ఇదిలావుంటే 'సూపర్ 6.. సూపర్ హిట్' సభకు ప్రజలు పెద్దఎత్తున మద్దతు పలికారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అనంతపురం సభతో వైకాపా దుకాణం మూతపడినట్లే అని చెప్పారు. ప్రజల స్పందన చూసి జగన్‌కు అసహనం పెరిగిపోయిందని విమర్శించారు. ప్రజలు బుద్ధి చెప్పినా తన సైకోయిజం మారలేదని జగన్ నిరూపించారు. ఆయన మళ్లీ అధికారంలోకి రావడం కల్లే. యూరియా కొరతపై రైతు పోరు అంటూ వైకాపా హడావిడి చేసింది. ఆ పార్టీ ఐదేళ్ల పాలనలో ఒక్క పనీ చేయలేదు.. ఎవరైనా చేసినా ఓర్వలేదు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోపిడీ చేయాలన్నదే జగన్ లక్ష్యం. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించాలన్నదే చంద్రబాబు ధ్యేయం. ఇద్దరి నాయకుల మధ్య తేడా ప్రజలకు బాగా తెలుసని గొట్టిపాటి రవికుమార్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా డకౌట్ ఖాయమని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. రాష్ట్రంలో వైకాపాకు భవిష్యత్ లేదని జగన్‌కు అర్థమైందన్నారు. హామీలన్నీ అమలు చేస్తాం. నవరత్నాల్లో ఒక్క రత్నమైనా జగన్ కోతల్లేకుండా అమలు చేశారా?ఆయనకు క్విడ్ ప్రోకో తప్ప పీపీపీ అంటే కనీసం అర్థం తెలుసా?మెడికల్ కాలేజీ టెండర్లలో పాల్గొనవద్దని బెదిరిస్తారా?ప్రజల కోసమే పీపీపీ మోడ్‌లో మెడికల్ కాలేజీల నిర్మాణం జరుగుతాయి. జగన్ వైఖరి నచ్చకే ప్రజలు వైకాపాను పాతాళంలోకి నెట్టారని డీబీవీ స్వామి అన్నారు.

# నంద్యాలలో సిసి రోడ్డును ప్రారంభించిన మంత్రి ఫరూక్

**సకాలంలో పూర్తి చేసిన కాంట్రాక్టర్‌కు అభినందనలు**

నంద్యాల, సెప్టెంబర్11(ఆర్ఎన్ఎ): నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో రూ.1.40 కోట్ల వ్యయంతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డును రాష్ట్ర న్యాయ శాఖ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లాంచనంగా ప్రారంభించారు. గురువారం నంద్యాలలోని పద్మావతి నగర్ స్పోర్ట్స్ స్టేడియం వద్ద నుండి పద్మావతి నగర్ ఆర్చి వరకు నిర్మించిన సి సి రోడ్డును మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ఆర్డిఓ విశ్వనాధ్ లతో కలిసి రాష్ట్ర మంత్రి ఫరూక్ ప్రరాభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఇంత నాణ్యతగా సిసి రోడ్డును నిర్మించడం పిఎవి గ్రూప్ చైర్మన్ కాంట్రాక్టర్ పబ్బతి వేణు గోపాల్ అభినందనీయమన్నారు. అనంతరం పబ్బతి వేణుగోపాల్ ను మంత్రి ఫరూక్, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈ గురప్ప యాదవ్ ,డి ఇ లు నాగభూషణ్ రెడ్డి, పవన్, రసూల్ ఏఈ హిమబిందు, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ నరహరి విశ్వనాథరెడ్డి అజయ్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## భారత్ ను టార్గెట్ చేసి బాగుపడిన చరిత్రా.

అతిగా ఆశపడే ఆడది.. అతిగా ఆవేశపడే మగాడు సుఖపడినట్లు చరిత్రలోనే లేదు.. ఇది ఓ సినిమా డైలాగ్. అయితే ఈ డైలాగ్ ఇప్పుడు భారత్‌తో కయ్యానికి కాలుదువ్విన దేశాలకు వర్తిస్తుంది. భారత్‌ను దెబ్బతీయాలని, డ్యామేజ్ చేయాలని చూసిన ఏదేశమూ బాగుపడలేదు. భారత్‌ను విమర్శించిన దేశాలు ఒక్కొక్కటిగా రాజకీయ, ఆర్థిక సంక్షోభాల్లో కూరుకుపోతున్నాయనే చర్చ ఇటీవల ఊపందుకుంది. మాల్దీవులు, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్, మయన్మార్, కెనడా, నేపాల్ వంటి దేశాలు వివిధ సమస్యలతో సతమతమవుతున్నాయి. ట్రంప్ వ్యవహారశైలి కారణంగా అమెరికా కూడా భారత్‌తో ఘర్షణ పడుతోందని, రాబోయే రోజుల్లో అది సంక్షోభంలోకి జారుకుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దక్షిణాసియా దేశాలైన మాల్దీవులు, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్, నేపాల్, మయన్మార్‌లు ఇటీవలి కాలంలో రాజకీయ, ఆర్థిక అస్థిరతలతో సతమతమవుతున్నాయి. ఈ దేశాలు భారత్‌తో సంబంధాలలో ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి, కొన్ని సందర్భాల్లో భారత్‌పై విమర్శలు గుప్పించాయి. ఈ సంక్షోభాల వెనుక ఆయా దేశాల అంతర్గత రాజకీయాలు, ఆర్థిక సమస్యలు, విదేశీ శక్తుల ప్రభావం కీలక పాత్ర పోషిస్తున్నాయి. 2023లో అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు 'ఇండియా ఔట్' నినాదంతో ఎన్నికల్లో గెలిచారు. భారత సైనిక ఉనికిని తొలగించాలని డిమాండ్ చేసిన ఆయన, చైనాతో సంబంధాలను బలోపేతం చేశారు. అయితే, 2024లో ఆర్థిక సంక్షోభం, పర్యాటక రంగంపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థలో ఒడిదొడుకులు మాల్దీవులను కుదిపాయి. దీంతో ముయిజ్జు భారత్‌తో సంబంధాలను మెరుగుపరచడానికి ప్రయత్నించారు, కానీ దేశంలో రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. 2024లో షేక్ హసీనా ప్రభుత్వం పతనం, విద్యార్థుల నిరసనలు బంగ్లాదేశ్‌ను రాజకీయ అనిశ్చితిలోకి నెట్టాయి. హసీనా భారత్‌తో సన్నిహిత సంబంధాలను కలిగి ఉండగా, ఆమె పతనం తర్వాత బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ), ఇతర ఇస్లామిస్ట్ సమూహాలు చైనా, పాకిస్తాన్‌లతో సంబంధాలను బలపరిచే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ మార్పు భారత్‌కు భద్రతా సవాళ్లను, మైనారిటీ హిందువులపై దాడుల ఆందోళనను తెచ్చిపెట్టింది. 2022లో ఆర్థిక సంక్షోభం శ్రీలంకను అతలాకుతలం చేసింది. గోటబాయ రాజపక్సే ప్రభుత్వం పతనం, అనుర కుమార దిస్సానాయకే నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. శ్రీలంక చైనాకు రుణబాధ్యతలు ఎక్కువగా ఉండగా, భారత్ 4 బిలియన్ డాలర్ల సహాయంతో ఆదుకుంది. దిస్సానాయకే భారత్‌తో సహకారాన్ని కొనసాగిస్తూ, చైనాతో సమతుల్యతను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. దీర్ఘకాలంగా భారత్‌తో శత్రుత్వం కలిగిన పాకిస్తాన్ ఆర్థిక, రాజకీయ సంక్షోభాలతో సతమతమవుతోంది. 2022లో ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం పతనం, ఆర్థిక అస్థిరత, ఉగ్రవాద బెడద పాకిస్తాన్‌ను బలహీనపరిచాయి. భారత్‌పై విమర్శలు, కాశ్మీర్ విషయంలో ఘర్షణాత్మక వైఖరి కొనసాగుతున్నప్పటికీ, షాంఘై సహకార సంస్థ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పాల్గొనడం, కర్తార్‌పూర్ కారిడార్ ఒప్పందం పునరుద్ధరణ వంటివి సంబంధాలలో కొంత మెరుగుదలకు సూచనలు. 2021లో సైనిక తిరుగుబాటు తర్వాత మయన్మార్ అంతర్యుద్ధంలో చిక్కుకుంది. దేశంలో 14% భూభాగం మాత్రమే జుంటా నియంత్రణలో ఉంది. ఈ అస్థిరత భారత్ ఈశాన్య సరిహద్దులలో ఉగ్రవాదం, మాదక ద్రవ్యాల రవాణా సమస్యలను తెచ్చిపెట్టింది. భారత్ మయన్మార్‌లోని తిరుగుబాటు గ్రూపులతో సంప్రదింపులు జరుపుతూ, దౌత్యపరమైన సమతుల్యతను కాపాడుతోంది. 2025లో సోషల్ మీడియా నిషేధం నేపథ్యంలో జెన్%-%జెడ్ నిరసనలు నేపాల్‌లో ప్రధాని కేపీ.శర్మ ఓలి రాజీనామాకు దారితీశాయి. ఓలి చైనాతో సంబంధాలను బలోపేతం చేస్తూ, బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ ఒప్పందాలపై సంతకం చేశారు, ఇది భారత్‌తో సంబంధాలలో ఒత్తిడిని తెచ్చింది. భారత్ ఈ పరిణామాలను దౌత్యపరంగా ఎదుర్కొంటూ, నేపాల్‌తో ఆర్థిక, సాంస్కృతిక సహకారాన్ని కొనసాగిస్తోంది. అమెరికా, భారత్‌తో సంబంధాలలో ఇటీవల కొన్ని ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ పాకిస్తాన్‌లోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌పై దాడి చేయడం అమెరికా రహస్య సైనిక కార్యకలాపాలను బహిర్గతం చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. దీని ప్రతీకారంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 25% అదనపు సుంకాలను విధించారని, ఆర్థిక ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని చర్చ జరుగుతోంది. అయితే, అమెరికా రాబోయే రోజుల్లో సంక్షోభంలోకి జారుకుంటుందనే వాదనకు స్పష్టమైన ఆధారాలు లేవు. అమెరికా ఆర్థిక వ్యవస్థ బలంగా ఉన్నప్పటికీ, భారత్‌తో వాణిజ్య ఉద్రిక్తతలు, దక్షిణాసియాలో చైనా ప్రభావం పెరుగుదల వంటి అంశాలు దాని విదేశాంగ విధానంపై ఒత్తిడిని తెచ్చే అవకాశం ఉంది. భారత్ తన పొరుగు దేశాలతో 'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానాన్ని కొనసాగిస్తోంది. బంగ్లాదేశ్‌కు 8 బిలియన్ డాలర్లు, శ్రీలంకకు 4 బిలియన్ డాలర్ల సహాయం, నేపాల్, మాల్దీవులతో ఆర్థిక, సాంస్కృతిక సహకారం ద్వారా భారత్ తన ప్రభావాన్ని కాపాడుకుంటోంది. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ ద్వారా ఈ దేశాల్లో పెట్టుబడులను పెంచుతుండగా, భారత్ బిమ్‌స్టెక్, బీబీఐఎన్ వంటి సబ్%-%రీజినల్ సహకార వేదికల ద్వారా చైనా ప్రభావాన్ని భారత్ క్వాడ్ (అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా) వంటి భాగస్వామ్యాల ద్వారా దక్షిణాసియాలో స్థిరత్వాన్ని పెంపొందించే ప్రయత్నం చేస్తోంది.

## నది తీర ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలి-సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్





మంత్రాలయం, సెప్టెంబర్ 11,(శ్రీచక్ర) : నదీతీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. గురువారం ఆదోని డివిజన్లోని మంత్రాలయం మరియు నందవరం మండలాల సరిహద్దు ప్రాంతంలో ఉన్న నల్ల వంక, దేరువంపు వంక ప్రాంతాలను అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... వర్షాకాలం కారణంగా నది వంకల వద్ద నీటి మట్టం పెరిగే అవకాశం ఉందని, ముఖ్యంగా తీరప్రాంత గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అవసరమని, గ్రామ ప్రజలు ఎప్పటికప్పుడు అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. అలాగే ఆయన సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ... ఎప్పటికప్పుడు వంక నీటి ప్రవాహం, వర్షాల ప్రభావం, తీరప్రాంత భద్రత పై పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే ప్రజలకు సమాచారం చేరేలా జాగ్రత్తలు తీసుకోవాలని, పునరావాసం అవసరమైతే ముందుగానే నదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఆర్థిక మంత్రి కి ఘన స్వాగతం





తిరుపతి, సెప్టెంబర్ 11(శ్రీచక్ర): మూడు రోజుల తిరుమల,తిరుపతి పర్యటన నిమిత్తం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు శ్రీమతి నిర్మలా సీతారామన్, తిరుపతి జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్ర ఆర్థిక,ప్రణాళిక,వాణిజ్య పన్నులు మరియు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర,జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్,టి.టి.డి బోర్డు మెంబెర్ భానుప్రకాష్, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట రెవిన్యూ డివిజనల్ అధికారులు భానుప్రకాశ్ రెడ్డి,కిరణ్మయి,డి ఎస్ పి తదితరులు రేణిగుంట విమానాశ్రయంలో స్వాగతం పలికారు.

## ఎక్సట్రా బేక్స్ లో ఫుడ్ ఇన్స్పెక్టర్ లు తనిఖీ కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



కోట సెప్టెంబర్ 11 (శ్రీ చక్ర): కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తిరుపతి జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ ఎన్. మద్దిలేటి అన్నారు. ఈ సందర్భంగా గురువారం కోట మండలంలోని విద్యానగర్ లో ఉన్న ఎక్సట్రా బేక్స్ లో కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక.కోటేశ్వరరావు,కోట మండల బీజేపీ అధ్యక్షులు పులి.సురేష్ లు తిరుపతి జిల్లా ఫుడ్ అధికారులు కు పిర్యాదు చేయడం జరిగింది.దీనితో గురువారం విద్యానగర్ లో ఉన్న ఎక్సట్రా బేక్స్ లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. అయితే ఆ బేకరీలో కల్తీ ఆహార పదార్థాలు అమ్ముతున్నారని ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్.మద్దిలేటి నిర్ధారణ చేయడం జరిగింది.అంతేకాకుండా ఆ బేకరీలోని పలు తినుబండరాలును ప్రత్యక్షంగా పరిశీలించారు.అనంతరం పలు ఆహార పదార్థాలను ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్యాంపుల్స్ కోసం తీసుకెళ్లారు.కల్తీ పదార్థాలు విక్రయంపై నివేదికను పై స్థాయి అధికారులుకు పంపుతామని ఫుడ్ ఇన్స్పెక్టర్ ఎన్.మద్దెలేటి తెలిపారు. అంతేకాకుండా బేకరీ,డాబా,హోటల్ లలో ఆహార పదార్థాల్లో కల్తీ ఉన్నట్లు సమాచారం అందితే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పనబాక. కోటేశ్వరరావు కోట మండల అధ్యక్షులు పులి సురేష్,తదితర బిజెపి నాయకులు పలువురు ఉన్నారు.

## విద్యుత్ తీగల షాక్ తో ఆవులు మృతి





కోట సెప్టెంబర్ 11 (శ్రీ చక్ర): కోట మండలంలోని కొత్తపట్నం పంచాయతీలోని వావిళ్లదొరువు గ్రామంలో మేత కోసం పొలాల్లోకి వెళ్లి తిరిగి వస్తుండగా అక్కడ ఉన్న 33/11 కే వి విద్యుత్ తీగలు తెగి క్రింద పడి ఉండడంతో ఎస్ కే.కరీముల్లా సాహెబ్,చిన్న వెంకటయ్య,ఇంగిలాల ఆది మూర్తి లకు చెందిన 4 ఆవులుకు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి.దీనితో మృతి చెందిన ఆవులు యజమానులు లబోదిబోమన్నారు.సమాచారం అందుకున్న స్థానిక కోట ఎస్ఐ పవన్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.ఎస్ ఐ పవన్ కుమార్ తో పాటు టీడీపీ నాయకులు వాటంబేటీ చెంగల్ రావు,బాధితులు ఉన్నారు.

## ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థకు సంబంధించి డ్రోన్ ప్రదర్శనపై ఒక గ్రామంలో డెమో చేయండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, సెప్టెంబర్ 11: కర్నూలు ట్రిపుల్ ఐటీ డిఎం విద్యా సంస్థ ఆధ్వర్యంలో రూపొందుతున్న డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని డెమో చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని తన క్యాంప్ కార్యాలయంలో ట్రిపుల్ ఐటీ డిఎం ఆధ్వర్యంలో రూపొందుతున్న డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ కు సంబంధించిన ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు ట్రిపుల్ ఐటి డిఎం ప్రొఫెసర్లు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ వ్యవస్థను రూపొందించడం పూర్తి అయిన నేపథ్యంలో ఒక గ్రామంలో డెమో ప్రదర్శన.చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తక్షణ వైద్య సదుపాయం అందించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందన్నారు. ఘటనా స్థలంలోనూ, ఆసుపత్రికి వెళ్తున్న సమయంలోను రోగుల పరిస్థితిని వైద్యులు ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేసి, వైద్య సేవలు అందించేందుకు ఈ వ్యవస్థ ఎంతగానో తోడ్పడుతుందని కలెక్టర్ తెలిపారు..ఈ వ్యవస్థ వైద్యులు, ఆసుపత్రుల మధ్య రియల్ టైం కమ్యూనికేషన్ నెట్వర్క్ ఏర్పరుస్తుందన్నారు. అత్యవసర ప్రొఫెసర్ కె కృష్ణ నాయక్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. రవికుమార్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, రాయలసీమ యూనివర్సిటీ విద్యార్థి ఖాసిఫా అంజుమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూమి కోసం తహసీల్దార్ కార్యాలయంలో గొడవ



మంత్రాలయం , సెప్టెంబర్ 11,(శ్రీచక్ర) :భూమి సమస్య పరిష్కారానికి వచ్చిన ఇరువర్గాల రైతులు తహసీల్దార్ కార్యాలయం లోనే ఒకరి పై ఒకరు దాడి చేసుకొని గొడవ సంఘటన చోటు చేసుకుంది. గురువారం మండల పరిధిలోని వగరూరు గ్రామానికి చెందిన రంగన్న, గోవిందు, మల్లన్న, వీరనాగుడు, దస్తగిరి, అనే రైతులకు సంభందించిన భూమి వివరాలు ఆన్లైన్లో ఉన్నాయి. గత తొమ్మిది నెలల క్రితం జరిగిన రీసర్వే తర్వాత రంగన్న, వీరనాగుడు, అయ్యన్న, నర్సన్న, నర్సిరెడ్డి, సర్వేనెంబర్ 256లో 1. 50 సెంట్లు భూమి పొరపాటున వారి పేర్ల తో పై అధికారులకు రెవెన్యూ అధికారులు పడడంతో అప్పటి నుండి సరిచేసుకునేందుకు కలెక్టర్, సబ్ కలెక్టర్ వద్దకు తిరిగినా ఫలితం లేదని తెలుసుకొని తహసీల్దార్ కె. రమాదేవికి, చూపించారు. ఈ విషయం పై సీనియర్ అసిస్టెంట్ జయరామిరెడ్డికి విఆర్ఓ ప్రభాకర్ లకు చూపించారు.విచారణ అనంతరం ఇరువురు సర్దుబాటు చేసుకోవా లని సూచించారు.లేనిపక్షంలోసమస్య సమస్యగానే మిగులుతుందని హెచ్చరించారు.మాభూమినిఇతరు లకుఎలాఇస్తామని చెప్పుకుంటూ తహసీల్దార్ గది నుంచి బయటకు రాగానే కార్యాలయంలోనే ఒకరి పై ఒకరు దూషించుకుంటూ పిడిగుద్దులతో దాడి చేసుకున్నారు. వారించినా గడవ సద్దుమణగలేదు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఇరువర్గాల వారిని పోలీస్టేషన్ కు తరలించారు. జరిగిన ఘటన పై ఎస్సై శివాంజల్ ఆదేశాల మేరకు ఇరువర్గాల వారి పై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మి నారాయణ తెలిపారు.

## జాతీయ రహదారి భూమలను పరిశీలించిన సబ్ కలెక్టర్



మంత్రాలయం, సెప్టెంబర్, 11,(శ్రీచక్ర ):చట్నీహల్లి నుంచి కల్లుదేవకుంట వరకు ప్రతిపాదిత జాతీయ రహదారి నిర్మాణం కొరకు భూ సేకరణ అవసరమైన ప్రాంతాలను ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలిం చారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రమాదేవి, మరియు రెవెన్యూ అధికారులతో కలిసి భూసేకరణకు అనువైన స్థలాలను, సరిహద్దు ప్రాంతాలను సమగ్రంగా పరిశీలించారు. భూములు సేకరించే ప్రక్రియలో రైతులకు, భూస్వాములకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ అధికారులు కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...జాతీయ రహదారి రూపకల్పన, నిర్మాణం పూర్తయిన తర్వాత ఈ ప్రాంత ప్రజలకు రాకపోకలు మరింత సులభం అవుతాయి. అభివృద్ధి దిశగా ఇది కీలక అడుగు అవుతుంది. భూసేకరణ ప్రక్రియను చట్టబద్ధంగా, పారదర్శకంగా కొనసాగించాలని, అభివృద్ధి పనుల కొరకు రైతుల సహకరించాలని ఈ కార్యక్రమంలో సర్వేయర్ అశోక్, ఆర్ ఐ జనార్దన్ రావు, విఆర్ఓ నాగేష్ తదితరులు ఉన్నారు.

## కర్నూలు జిల్లా కొత్త కలెక్టర్ గా డా.అట్టాడ సిరి



కర్నూలు, సెప్టెంబర్ 11 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా నూతన కలెక్టర్గా డా. అట్టాడ సిరి నియమితుల య్యారు. సెకండరీ హెల్త్ డైరెక్టర్ ఉన్న ఆమెను జిల్లా కలెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత కలెక్టర్ రంజిత్ బాషాను బదిలీ చేసిన ప్రభుత్వం ఆయనకు పోస్టింగ్ ఇవ్వాల్సి ఉంది.

# భారీ వర్షంతో పెంచకపాడు వక్కేరు వాగుతో గ్రామ ప్రజలు ఇక్కట్లు





కల్లూరు, సెప్టెంబర్ 11 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా కల్లూరు మండలంలో గురువారం తెల్లవారు జామున కురిసిన భారీ కుండపోత వర్షం వల్ల పెంచికలపాడు గ్రామంలోని వక్కేరువాగు నిండి బ్రిడ్జిలో వర్షం నీరు ఎక్కి పారు తుండటంతో అ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోయాయి. మాజీ ఎంపీటీసీ కృష్ణ ఆధ్వర్యంలో వరద నీటిలో ఇబ్బందులు పడుతున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

# ప్రతి వీధి పరిశుభ్రంగా ఉంచాలి

## మైక్రో పాకెట్ల పరిధిలో పారిశుద్ధ్య సిబ్బంది వివరాలు

## నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్



కర్నూలు, సెప్టెంబర్ 11 (శ్రీచక్ర): నగరంలోని ప్రతి వీధి పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక కార్యాలయంలో పారిశుద్ధ్య తనిఖీదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఎక్కడా చెత్త కుప్పలు పేరుకుపోకుండా గార్బేజ్ పాయింట్లను పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. 16 శానిటేషన్ డివిజన్లలోని 417 మైక్రో పాకెట్ల పరిధిలో పారిశుద్ధ్య కార్మికులు, శానిటేషన్ సెక్రటరీ వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. గృహాల నుండి చెత్తను సరైన సమయానికి సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రేపు పట్టణ ప్రణాళిక సమస్యలపై ఓపెన్ ఫోరం

## పౌరుల సమస్యలకు సత్వరమే పరిష్కారం

## నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్



కర్నూలు, సెప్టెంబర్ 11 (శ్రీచక్ర): కర్నూలు నగరంలో పౌరుల సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు శుక్రవారం "ఓపెన్ ఫోరం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి. విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎస్బిఐ ఉద్యోగుల కాలనీ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన ఎల్ఆర్ఎస్, నిర్మాణ అనుమతులు వంటి సేవలలో తలెత్తుతున్న ఇబ్బందులపై పౌరులు తమ సమస్యలను నేరుగా చెప్పవచ్చునన్నారు. పౌరుల ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశిస్తామని కమిషనర్ తెలిపారు. నగర ప్రజల నుండి అందిన సూచనలు, ఫిర్యాదులు మున్సిపల్ పాలనలో పారదర్శకత పెంచడమే కాకుండా వేగవంతమైన సేవలందించేందుకు తోడ్పడతాయని ఆయన వివరించారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# రైతుల తరపున మాట్లాడడం తప్పా

## 5 ఏళ్లలో ఏ రైతూ యూరియా కోసం ఇబ్బంది పడలేదు
## పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంబోపాల్ రెడ్డి



కర్నూలు, సెప్టెంబర్ 11 (శ్రీచక్ర): వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడారు. అన్నదాత పోరు' కార్యక్రమంపై ఎందుకంత భయం? రైతుల తరపున మాట్లాడడం తప్పా? వారితో కలిసి ఆర్డీఓలకు అర్జీలు కూడా ఇవ్వొద్దా? ఎందుకంత దారుణంగా అడ్డుకునే ప్రయత్నం చేశారు అని కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఏనాడూఈ స్థితి లేదు. 5 ఏళ్లలో ఏ రైతూ యూరియా కోసం ఇబ్బంది పడలేదు. ఇప్పుడు యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించారు. ఒక్కో బస్తాపై రూ. 200కు పైగా అదనంగా వసూలుయూరియా కొరతలో దాదాపు రూ. 250 కోట్ల స్కామ్ అని అన్నారు. స్కామ్‌ల్లో పరాకాష్ట కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణశనక్కాయలు, బెల్లానికి కాలేజీలు కట్టబెట్టే యత్నం వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో వైద్య ఆరోగ్య రంగం కీలకం ఆ రంగంలో విప్లవాత్మక నిర్ణయాలు. కార్యక్రమాల అమలుఒకేసారి 17 మెడికల్ కాలేజీల పనులు మొదలుపెట్టాం 2023?24 విద్యా సంవత్సరంలో 5 కాలేజీలు ప్రారంభంఆ తర్వాత ఏడాది మరో 6 కాలేజీలు మొదలయ్యేలా ప్రణాళిక గత ఎన్నికల నాటికే పులివెందుల, పాడేరు కాలేజీల పూర్తి అయింది..ఆ మెడికల్ కాలేజీలపై సీఎం చంద్రబాబు కుట్ర జగన్‌కు పేరొస్తుందన్న అక్కసుతో పనులన్నీ ఆపివేత ఏకంగా 10 మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిర్ణయంఅక్కడా స్కామ్ చేస్తున్న సీఎం చంద్రబాబుమెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం అన్ని విధాలుగా పోరాడతాం అని అన్నారు..ఈ కార్యక్రమాల్లో ప్రజలు, ఇతర పార్టీలూ పాల్గొనాలి మెడికల్ కాలేజీలు ప్రభుత్వ గొప్ప సంపద భవిష్యత్తులో వాటి విలువ దాదాపు లక్ష కోట్లు వాటిని కాపాడుకుంటే ఎన్నెన్నో ప్రయోజనాలు అందుకే మా పోరాటంలో అందరూ కలిసి రావాలి కాటసాని అన్నారు..ఎన్నికల హామీలన్నీ ఎగ్గొట్టిన సీఎం చంద్రబాబు సూపర్‌సిక్స్ లేదు. సూపర్ సెవెన్ కూడా లేదుఅన్ని వర్గాలను దారుణంగా మోసం చేసిన సీఎం అయినా సూపర్‌సిక్స్.. సూపర్‌హిట్ అంటూ ప్రచారం ఆర్భాటంగా బహిరంగ సభ నిర్వహణ అట్టర్‌ఫ్లాప్ అయిన సినిమాకు విజయోత్సవ సభ అచ్చం అలాగే కూటమి ప్రభుత్వ బహిరంగ సభ పెట్టింది అని అన్నారు..రాష్ట్ర అప్పుల్లో సీఎం చంద్రబాబు ఒక రికార్డ్ 15 నెలల్లోనే దాదాపు రూ. 2 లక్షల కోట్ల అప్పు ఏ ఒక్క పథకం అమలు లేకపోయినా అప్పులు ఆ డబ్బంతా ఎక్కడికి, ఎవరి జేబుల్లోకి పోతోంది? కూటమి ప్రభుత్వంలో యథేచ్ఛ దోపిడి, అవినీతి ఇటు ప్రభుత్వ సంపద పూర్తిగా తగ్గిపోతోంది అటు చంద్రబాబు ఆయన అనుయాయుల సంపద పెరుగుతోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు,కార్పొరేటర్లు అనుబంధం విభాగాల వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# రైతుల నుండి కొనుగోలు చేసిన ఉల్లిని రైతు బజార్లు, ఇతర జిల్లాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలి

## ఉల్లి పంట తీసుకొని వచ్చే రైతులు ఖచ్చితంగా ఆరబెట్టిన వాటిని మాత్రమే మార్కెట్ యార్డ్ లోకి తీసుకొని వచ్చే విధంగా చర్యలు చేపట్టండి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, సెప్టెంబర్ 11 (శ్రీచక్ర): రైతుల నుండి కొనుగోలు చేసిన ఉల్లిని రైతు బజార్లు, ఇతర జిల్లాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కర్నూలు మార్కెట్ యార్డు లో రైతులు తెచ్చిన ఉల్లి ఉత్పత్తులను పరిశీలించి, రైతులతో మాట్లాడి, అనంతరం అధికారులు, ట్రేడర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులు తీసుకొని వచ్చిన ఉల్లి పంటను పరిశీలిస్తూ, ఎన్ని రోజులు అరబెట్టారని కలెక్టర్ రైతులను ఆరా తీశారు...డ్యామేజి అయిన ఉల్లిని పరిశీలిస్తూ, ఆరబెట్టకుండా మార్కెట్ యార్డ్ కు తీసుకువస్తే డ్యామేజి అవుతుందని, అలా కాకుండా బాగా ఆరబెట్టిన పంటను మార్కెట్ యార్డ్ లోకి తీసుకొని వస్తే మంచి రేటుకు విక్రయించడానికి అవకాశం ఉంటుందని రైతులకు వివరించారు. మార్కెట్ యార్డ్ లోకి ఉల్లి పంట తీసుకొని వచ్చే ప్రతి రైతు ఉల్లిని బాగా ఆరబెట్టి తీసుకొని రావాలని కలెక్టర్ రైతులను కోరారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ, ఉల్లి నాణ్యతను పరిశీలించి, ఏ, బి గ్రేడ్లుగా విభజించి, నాణ్యత బాగా ఉన్న ఉల్లిని ఇతర జిల్లాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా మార్కెటింగ్ ఏడి నిర్దేశించిన ఇండెంట్ ప్రకారం రైతు బజార్లకు ఉల్లిని తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్క్ ఫెడ్ డిఎం ను ఆదేశించారు. ఎప్పటికప్పుడు మార్కెట్ యార్డ్ లో ఉన్న ఉల్లిని తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఫీల్డ్ లెవెల్ లో విజిట్ చేసి నార్మ్స్ ప్రకారం ఉల్లి పంట ను 110 రోజులు పండించిన తర్వాత తీసుకొని వస్తున్నారా? లేదా అని వెరిఫై చేసి సర్టిఫై చేసి పంపాలని కలెక్టర్ జిల్లా ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు..ట్రేడర్లు తక్కువగా కొనుగోలు చేస్తున్నారని, నాణ్యత బాగా ఉన్న ఉల్లిని ఎక్కువ ప్రమాణంలో ట్రేడర్లు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు... కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, మార్క్ ఫెడ్ డిఎం రాజు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడి నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి పౌరుడు ఓటు హక్కు పొందాలి

## కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ పి. విశ్వనాథ్



రాజకీయ పార్టీల ప్రతినిధులు చొరవ చూపాలికర్నూలు, సెప్టెంబర్ 11 (శ్రీచక్ర): ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సూచించారు. గురువారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ? ఓటరు జాబితా సవరణలో భాగంగా ఫారం 6, 7, 8లను వినియోగించుకోవాలని, ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలా రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి, సలహాలు, సూచనలు, ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే త్వరితగతిన బూత్ ఏజెంట్ల జాబితాను సమర్పించాలని, ఈ ప్రక్రియలో ఆలస్యం చేయవద్దని ఆయన సూచించారు. ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడం అందరి బాధ్యతగా కమిషనర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ





పెద్దకడబూరు, సెప్టెంబర్ 11, ( శ్రీ చక్ర ): మండల కేంద్రమైన పెద్దకడబూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు క్షయ వ్యాధిగ్రస్తులకు ఎం ఓ టి సి డాక్టర్ శేఖన్ భాను, డా. కేజియా లు గురువారం పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది సహకారంతో వెయ్యి రూపాయలు విలువ చేసే పోషకాహార కిట్లను ఐదుగురు క్షయ వ్యాధిగ్రస్తులకు పంపిణీ చేయడం జరిగిందని, వీరికి మరో ఐదు నెలల పాటు పోషకాహార కిట్లను పంపిణీ చేస్తామన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులు ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి టీబి ముక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పేద క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీ. హెచ్.ఓ ఆదినారాయణ, సూపర్వైజర్లు లక్ష్మీనరసమ్మ, బాబు రాజు,భాస్కర్,ఖాదర్బాషా, ఎం.ల్. హెచ్పీలు, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# నల్ల వాగులో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు - తప్పిన పెను ప్రమాదం



మంత్రాలయం, సెప్టెంబర్ 11,(శ్రీచక్ర) : మంత్రాలయంలో కురిసిన భారీ వర్షాలకు నాగలదిన్నె రోడ్డులోని గ్రామ సమీపంలోని నల్ల వాగు ఉప్పొంగింది. గురువారం ఉదయం బడి పిల్లలను తీసుకు రావటానికి మంత్రాలయం నుంచి బయలు దేరిన ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో బస్సు నల్ల వాగులో చిక్కుకుంది. అయితే బస్సులో బడి పిల్లలు గాని ఇతర ప్రయాణికులు ఎవరూ లేక పోవడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులో ఉన్న డ్రైవర్, కండక్టర్ సురక్షితంగా బయటకు రావడం జరిగింది. అక్కడ ఉన్న గ్రామస్తులు, రైతుల సహకారంతో ఆర్టీసీ బస్సును ట్రాక్టర్ సహాయంతో బయటకు లాగారు. నిండుగా ప్రవహిస్తున్న నల్లవాగులో ఆర్టీసీ బస్సు వెళ్లి అక్కడ బురదలో ఇరుక్కు పోవడంతో బస్సు వాగు మధ్యలో నిలిచిపోవడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఎట్టకేలకు బస్సు నల్ల వాగు నుంచి బయట పడటంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 11(శ్రీచక్ర):తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్,ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించుకున్నారు.వీరికి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ఆహ్వానం పలికారు.?స్వామి, అమ్మవార్ల దర్శనం అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేలకు ఆశీర్వాదం అందించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులైన కుమార్,మాధవ మహేష్,గరికపాటి చంద్ర,ఈర్ల చిరంజీవి,కవిత,లీలాధర్ తదితరులు పాల్గొన్నారు.?

# పోలేరమ్మ కు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి



తిరుపతి,సెప్టెంబర్ 11(శ్రీచక్ర):జాతర సందర్భంగా తిరుపతి జిల్లా వెంకటగిరి శ్రీపోలేరమ్మ కు పట్టువస్త్రాలు సమర్పించి,రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే కె. రామకృష్ణ, జిల్లా కలెక్టర్ డా.ఎన్.వెంకటేశ్వర్ మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం ధ్యాన మందిరం నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు.

# సఖి వన్ స్టాప్ సెంటర్ –మిషన్ శక్తి సంకల్పపై అవగాహన



రామచంద్రపురం, సెప్టెంబర్ 11( శ్రీచక్ర) డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ కోనసీమ జిల్లాజిల్లామహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇంచార్జ్ అధికారిణి వై విజయశ్రీ ఆదేశాల మేరకు రామచంద్రపురం ప్రాజెక్ట్ రామచంద్రపురం నందు సిడిపిఓ వి.వరాహలక్ష్మి ఆధ్వర్యంలో సూపర్వైజర్ నాగమణి సహకారంతో సఖి వన్ స్టాప్ సెంటర్, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఏఅంబికా దేవి, సిబ్బంది పారాలికల్ పారామెడికల్ ,కౌన్సిలర్,కేస్ వర్కర్, కలిసి పది రోజులు సంకల్ప అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం సమాజంలో అనేక చోట్ల పలు రకాలుగా బాల్య వివాహాలు అనేవి జరుగుతున్నాయని అన్నారు. బాల్య వివాహాల ప్రభావంచిన్న వయస్సులోనే వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే సంబంధిత సంపర్కంతో బాటు గర్భవతులు కావడం, దీనితోబాటు రక్త హీనత సోకడానికీ, అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. ఈ బాలికలకు హోదా , శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, వ్యక్తుల వేధింపులకు , సామాజికంగా విడిగా ఉండటం వంటి పరిస్థితులకు గురౌతారని తెలిపారు.దీంతో చదువు ఆగిపోవడం, లేదా అర్ధవంతమైన పనిలేకపోవ డం వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుందన్నారు. లేత వయస్సులో వివాహాలు జరగడం వల్ల కాన్పు కష్టం కావటం వల్ల ప్రసూతి మరణాలు , శిశు మరణాలు అధిక శాతంలో ఉన్నాయబయని, అబ్బాయి కి 21, అమ్మాయికి 18 వయసు లేకుండా వివాహం చేసినట్లు అయితే చట్ట విరుద్ధం, అని ఈసందర్భంగా ఫాక్సోచట్టం గురించి వివరించటం వివరాంచారు.సఖి వన్ స్టాప్ సెంటర్ నుంచి అందించే సేవలు గురించి, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181 గురించి వివరించారు.

# కుష్టు వ్యాధి గ్రామస్తులకు కౌన్సిలింగ్

రామచంద్రపురం, సెప్టెంబర్ 11 (శ్రీచక్ర)రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ లో కుష్టు వ్యాధిగ్రస్తులకు నిర్వహించే కౌన్సిలింగ్ లో భాగంగా డాక్టర్ కళ్యాణ్ అనుమానిత కేసులను పరీక్షించి వ్యాధిగ్రస్తులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు మందులు ఏవిధంగా తీసుకోవాలి ,వ్యాధి సోకిన తర్వాత ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలను తెలియజేశారు.,ప్రారంభ దశలో వ్యాధిని గుర్తిస్తే అంగవైకల్యము రాకుండా నివారించ వచ్చని ఈసందర్భంగా తెలియజేశారు ,ఎవరికైనా తమ తమ గ్రామాల్లో ఒంటిమీద రాగి రంగు మచ్చలు ఉన్నచో వెంటనే దగ్గరలో ఉన్న వైద్యులను సంప్రదించి ప్రారంభంలో చికిత్స తీసుకుంటే అంగవైకల్యము రాకుండా నివారించని తెలియజేశారు . అదేవిధంగా రియాక్షన్ తో ఉన్న పేషెంట్ ను మెరుగైన చికిత్స కొరకు కత్తిపూడి రిఫరల్ హాస్పటల్ పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పారామెడికల్ అధికారి మాధవరపు వెంకటేశ్వర్లు ,రిటైల్ పారామెడికల్ ఆఫీసర్ , ఏరియా హాస్పటల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ గొల్లపల్లి కృష్ణ ,రిటైర్డ్ డిపిఎంఓ దాసి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం ద్వారానే ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తి సాధ్యమని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజ్ కుమార్ తెలిపారు.



ఆత్మకూరు సెప్టెంబర్ 11. శ్రీ చక్ర.గురువారం ఆత్మకూరు మండలం నాగులపాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎం రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆయన పాల్గొన్నారు. వ్యవసాయంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతులకు కొత్త దిశ చూపుతున్నాయన్నారు. ప్రకృతి సిద్ధంగా లభించే వనరులను వినియోగించుకోవడం ద్వారా కూరగాయలు, పండ్ల మొక్కలు, ఆకుకూరలు, వరి మొదలైన పంటలు ఆరోగ్యకరంగా పెరుగుతాయని, మట్టిసారం నిలకడగా ఉంటుందన్నారు. రసాయనాలు అధిక మోతాదులో వాడటం వల్ల ప్రకృతి కలుషితంతో పాటు భూసారం తగ్గి, ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని వివరించారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సహజంగా ఏర్పడే ఎరువులు, విత్తనాలు, కీటక నియంత్రణ పద్ధతులు రైతులకు తక్కువ ఖర్చుతో అధిక లాభాలు అందిస్తున్నాయన్నారు. పశువుల ఎరువు, ఆకులు, కంపోస్ట్, వర్మీ కంపోస్ట్ లాంటి సహజ ఎరువులు మట్టి సారాన్ని పెంచుతాయని రైతులకు వివరించారు. గుడ్లగూబలు, పక్షులు, చీమలు వంటి జీవులు కీటకాలను నియంత్రించడం ద్వారా రసాయన మందుల అవసరాన్ని తగ్గిస్తున్నాయన్నారు. బహుళ జాతి విత్తనాలు (పి ఎం డి ఎస్) వినియోగం కూడా భవిష్యత్ తరాలకు మట్టిశక్తి కాపాడేందుకు తోడ్పడుతుందన్నారు. రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయం వైపు ఆసక్తి చూపించాలని, ప్రభుత్వ పరంగా రైతులను ప్రోత్సహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. అనంతరం పిఎండిఎస్ విత్తనాలను పంపిణీ చేసి, గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించేలా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే కిషోర్ బాబు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వి ప్రత్యూష, మాస్టర్ ట్రైనర్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు గడ్డి మందు దుర్వినియోగం కాకుండా చర్యలు చేపట్టాలి

**నిబంధనలు అతిక్రమిస్తే షాపులు లైసెన్స్ రద్దు చేస్తాం**
**దసరాకు ఆటో కార్మికులకు రూ.15 వేలు**
**అధికారులకు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాలు**

రామచంద్రపురం, సెప్టెంబర్ 11( శ్రీచక్ర)ఎరువులు,పురుగుల మందులు అమ్మే వ్యాపారస్తులు నిబంధనలు పాటించాలని, వాటిని అతిక్రమిస్తే షాపులు లైసెన్స్ లు రద్దు చేయడానికి వెనుకాడబోమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. గురువారం రామచంద్రపురంలో మంత్రి క్యాంపు కార్యాలయం నందు ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఇటీవల కాలంలో గడ్డి మందు తీసుకుని చనిపోయేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో మంత్రి సుభాష్ ఆందోళన వ్యక్తం చేశారు. పురుగుమందుల చట్టం 1968 ప్రకారం పురుగుల మందు, గడ్డి మందులు కొనుగోలు చేసే రైతులకు బిల్లులు ఇవ్వాలని, అలాగే రైతుల పాసు పుస్తకాలు చూసి మాత్రమే అమ్మకాలు జరపాలని ఆదేశించారు. ఇప్పటికే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, కాకినాడ జిల్లా కలెక్టర్ లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. గడచిన ఏడాది కాలంలో రామచంద్రపురం నియోజవర్గంలో, ఇతర ప్రాంతాల్లోనూ గడ్డి మందు సేవించి సుమారు 35 మంది మృత్యువాత పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిణామాల వల్ల విలువైన మనిషి ప్రాణాలతో పాటు, ఆయా కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని ఉదహరించారు. పాసు బుక్కులు, బిల్లులు లేకుండా అమ్మకాలు చేసిన షాపులపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారస్తులు వ్యవసాయ శాఖ అధికారులతో సహకరించాలని కోరారు. వైసీపీ చేస్తున్న ఎరువులు కొరత అంశంపై మంత్రి సుభాష్ స్పందిస్తూ వైసిపి కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ,



అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేని తనంతో విష ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గత వైసిపి ప్రభుత్వం కంటే మెరుగ్గా రైతుల కోసం 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచామన్నారు. వైసీపీలో ఉన్న పేటీఎం బ్యాచ్ సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు గమనించాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సంపూర్ణంగా అమలు చేయడంతో జగన్కు నిద్ర పట్టట్లేదు అని అందుకే అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని దుయ్యబడ్డారు. అధికారం లేదని బెంగతో డీలా పడ్డారని జగన్ కు సానుభూతి వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ –బంపర్ హిట్ రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని మంత్రి సుభాష్ ఆనందం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకం అమలు పట్ల మహిళా లోకం సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అనంతపురం జిల్లాలో జరిగిన సభకు విచ్చేసి కూటమి ప్రభుత్వానికి జేజేలు పలికారు అన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా సంక్షేమం,అభివృద్ధి విషయంలో ప్రభుత్వం రాజీ లేకుండా ముందుకు దూసుకుపోతున్నా మన్నారు . ఆటో కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం వల్ల ఇబ్బందులు పడుతున్నామని బాధపడుతున్న ఆటో కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. అనంతపురం జిల్లాలో జరిగిన సభలో విజినరీ నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దసరా పండుగ నాడు ఆటో కార్మికులకు రూ.15 వేలు చొప్పున ఇవ్వనున్నట్టు ప్రకటించారన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని గుర్తు చేశారు. ఈ నిర్ణయంతో ఆటో కార్మికులు కూడా తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు బొండా వెంకన్న, కోతులింకా సొసైటీ అధ్యక్షులు బోండా వెంకట నరసింహ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలను చెక్ పెట్టేందుకే స్మార్ట్ రేషన్ కార్డులు.కార్మిక శాఖ మంత్రి సుభాష్

రామచంద్రపురం , సెప్టెంబర్ 11( శ్రీచక్ర) రేషన్ అక్రమాలకు చెక్ పెట్టే విధంగా రూపొందిం చిన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ ను రాష్ట్రంలో ఎక్కడ నుండి అయిన పొందేందుకు కార్డుదారులకు ఆస్కారం ఉందని ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసు కోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ తెలిపారు. గురువారం స్థానిక మండల పరిధిలో ముచ్చుమిల్లి గ్రామంలో 17వ వార్డు చౌకదారుల దుకాణం నెంబర్ 4 నందు స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని స్మార్ట్ కార్డులను ఆర్డిఓ దేవరకొండ అఖిల ,జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ .ఉదయ భాస్కర్, తహసిల్దార్ మృత్యుంజయరావు కార్డుదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సరికొత్తగా క్యూఆర్ కోడ్ ఆధారిత రేషన్ కార్డులను రూపొందించిందన్నారు రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా నివారించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో రేషన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వ హించేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల వినూత్న విధానాన్ని





ప్రవేశ పెట్టిందన్నారు. రేషన్ బియ్యం దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగించి అక్రమాలకు చెక్ పెడుతూ స్మార్ట్ కార్డులు రూపొందించినట్లు తెలిపారు. ఆర్డీవో అఖిల మాట్లాడుతూ ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్ ఉంటుందని, కార్డు ద్వారా రేషన్ తీసు కున్న వెంటనే రాష్ట్ర జిల్లా స్థాయిలో అధికారులకు సమాచారం అందేలా వ్యవస్థను ప్రభుత్వం తయారు చేసి నట్లు తెలిపారు. డీఎస్ఓ ఉదయభాస్కర్ మాట్లాడుతూ మండలంలో ఉన్న 58 రేషన్ షాపులలో 34,252 కార్డుదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం 65 ఏళ్లు దాటిన వయో వృద్ధులకు వికలాంగులకు ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగు తుందన్నారు. ఇలా ఆధు నికసాంకేతికతను ఉపయోగించి రేషన్ పంపిణీలో పారదర్శకత, సమ ర్ధత పెంచడమే లక్ష్యంగా ఈ కార్డులను రూపకల్పన చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఓ ప్రియదర్శిని, రెవెన్యూ సివిల్ సప్లైస్ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

# పోలీసులు మారకపోతే మంథని నుంచే ప్రళయం మొదలవుతుంది

**-నేపాల్ ప్రభుత్వం ఆంక్షలు పెడితే ఏం జరుగుతుందో గమనించాలే**
**-మంథనిలో నేపాల్ పరిస్థితి పునరావృతం కాకుండా పోలీసులు మారాలి**
**-పోలీసులకు ఉద్యోగాలు ఇచ్చింది బారత రాజ్యాంగమని గుర్తించాలే**
**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మంథని సెప్టెంబర్ 11, రాజకీయ పార్టీలను, ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించే హక్కు ఉందని హైకోర్టు తీర్పు ఇచ్చిన క్రమంలో మంథని నియోజకవర్గంలో పోలీసులు మారక పోతే మంథని నుంచే ప్రళయం మొదలు అవుతుందనిమంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హెచ్చరించారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పుట్ట మధూకర్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో పోలీసుల అరాచకాలు పెరిగిపోతున్నాయని,దుద్దిళ్ల కుటుంబానికి ఎప్పుడు పదవులు వస్తే అప్పుడు వాళ్ల నిజస్వరూపాలను చూపించడం పరిపాటిగా మారిందన్నారు. పోలీసుల్లో ఎస్సీలు, బీసీలు ఉన్నారని, వాళ్లను వాడుకుని కరివేపాకులా పడేయడం ఖాయమన్నారు. . రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21నెలలు గడుస్తున్నా 420హమీలకు మానిఫెస్టో కమిటి చైర్మన్గా ఉన్న మంథని ఎమ్మెల్యే యూత్,మహిళా రైతు డిక్లరేషన్ల గురించి ఆలోచన చేయడం లేదన్నారు. వృద్దులు వికలాంగుల పించన్ పెంపు కోసంఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. అయితే సోషల్ మీడియా విషయంలో పోలీసులు, ప్రభుత్వం అత్యుత్సాహం చూపిస్తోందని, ఇప్పటికే అనేక మందిపై కేసులు నమోదు చేశారన్నారు. ఇలాంటిదే నేపాల్లో యువత మా ఆకలి తీర్చాలని ఆలోచనచేయడం లేదని, మా ఆశీస్సులతో విలాసాలు గడుపుతున్నారని సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అది జీర్ణించుకోలేని ప్రభుత్వం ఆంక్షలు పెట్టిందని, కానీ ప్రస్తుతం అక్కడ ఎలాంటి పరిస్థితులను ప్రభుత్వం ఎదుర్కొంటుందో మనం చూస్తూనే ఉన్నామనిఅన్నారు. అలాంటి పరిస్థితి మంథనిలో పునరావృతకాకుండా పోలీసులు, ప్రభుత్వం, ముఖ్యంగా మంథని ఎమ్మెల్యే కళ్లు తెరువాలన్నారు. ప్రస్తుతం 21నెలలు గడిచినా ఈప్రాంతంలో 21కార్యక్రమాలు చేయలేదని, 21మందికి ఉద్యోగాలు ఇప్పించలేదనివిమర్శించారు.అయితే సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అక్రమ కేసులు పెడుతున్నారని, నల్లబాలు అలియాస్ శశిధర్ అనే వ్యక్తి ప్రభుత్వంపై కాంగ్రెస్ పాలన రాష్ట్రానికి చీడపురుగులాంటిదని వ్యాఖ్యానిస్తే అతనిపై కేసులు పెట్టి అరాచకం చేసిండ్లనితెలిపారు. ఈ విషయంలో హైకోర్డు ఆ కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చిందని, తొమ్మిది రాష్ట్రాల్లో కేసులను పరిశీలిస్తే కేసులన్నీ కానిస్టేబుళ్లు ఎఫ్ఐఆర్ చేస్తున్నారని తేలిందని ఇది అవమానకరమని హైకోర్డు వెల్లడించిందన్నారు. అంతేకాకుండా ఎవరిమీదనైతేఆరోపణలు చేస్తరో ఆ వ్యక్తి స్వయంగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పిందన్నారు. హైకోర్డు తీర్పు వెలువరించిన క్రమంలో మంథని పోలీసుల్లో మార్పు రావాలన్నారు. బారత రాజ్యాంగం మాత్రమే మీకు ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమోరేవంత్రెడ్డో దుద్దిళ్ల శ్రీధర్బాబో మీకు ఉద్యోగాలు ఇవ్వలేదని విషయాన్ని గుర్తించాలన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆనాడు గొప్పగా ఆలోచన చేసి రాజ్యాంగం రాసి ఉండకపోతే ఈనాడు కాంగ్రెస్ పార్టీ ఆస్తులు,భూములు చదువు ఉన్నవాళ్లకే ఓటు హక్కుఇచ్చేదన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే వాళ్లకు ఒక్కశాతం కూడా మంథని ఎమ్మెల్యే పని చేయలేదని ఆయన విమర్శించారు. నాయకులపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తే మంచి పదవులు వస్తాయే కానీ పోలీసులుజైలుకు పోతే వాళ్ల కుటుంబాలు రోడ్డున పడుతాయనే విషయాన్ని గమనించాలన్నారు.

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలతో రాత్రి బస (పల్లె నిద్ర) కార్యక్రమాలు నిర్వహిస్తున్న కర్నూలు పోలీసులు



కర్నూలు :-జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలలో జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు 6 గ్రామాలలో రాత్రి బస ( పల్లె నిద్ర) కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామస్తులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.రోడ్డు ప్రమాదాలు, డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదని, మహిళలు, బాలబాలికల పై జరిగే నేరాల గురించి , సైబర్ మోసాల బారిన పడకూడదని, అపరిచితుల కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు.ద్విచక్ర వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పిస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో మీ పై మీ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకుని రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన చేస్తున్నారు.గ్రామాలలో ఏలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకునే భాద్యత పోలీసు అధికారులకు ఉంటుందని, అందుకోసం గ్రామాలలోని ప్రజలు తమ వంతు భాద్యతగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలోని యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలియజేస్తున్నారు. అదేవిధంగా యువత చెడు వ్యాసనాలకు లోను కాకుండా మీ కుటుంబాలకు తోడుగా ఉండాలని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమాలలో గ్రామాలలోని ప్రజలు యువత, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమం




శ్రీశైలం సెప్టెంబర్ 11 శ్రీశైల మహాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారా ధన కార్యక్రమంలో భాగంగా) గురువారం నాడు శ్రీమాతా సత్సంగ్ బృందం, కర్నూలు వారిచే శివానందలహరి, సౌందర్యలహరి పారాయణ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ పారాయణ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. రెండవ కార్యక్రమములో భాగంగా ఎన్. రామన్నగౌడ్ మరియు వారి బృందం, బొల్లవరం గ్రామం, సద్యాల జిల్లా వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ నామసంకీర్తన పారాయణ, హరికథ, బుర్రకథ, సంప్రదాయనృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.

## తిరుపతి నుంచి షిర్డీకి మరిన్ని సర్వీసులు

తిరుపతి సెప్టెంబర్ 11, తిరుపతి మీదుగా షిర్డీ వెళ్లాలనుకునే ప్రయాణికులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. ఎప్పటి నుంచో భక్తుల నుంచి ఉన్న అభ్యర్థనకు గ్రీన్ సిగ్నల్ పడింది. రోజూ తిరుపతి షిర్డీ మధ్య ట్రైన్ నడపాలనే రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనకు కేంద్ర రైల్వే శాఖ ఓకే చెప్పంది. దీంతో త్వరలోనే ఈ ఈ రెండు స్టేషన్ల మధ్య ప్రతి రోజూ ట్రైన్ నడవబోతోంది. తిరుపతి షిర్డీ మధ్య ప్రస్తుతం 07637/07638 నెంబర్ ఉన్న ట్రైన్ నడుస్తోంది. ఇది కేవలం ఆదివారం మాత్రమే అందుబాటులో ఉంటుంది. దీన్ని ప్రతి రోజూ నడపాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే ఈ ట్రైన్ ప్రతి రోజూ భక్తులకు అందుబాటులో ఉంటుంది. ఈ మధ్య కాలంలో ఈ ట్రైన్ అన్ని రోజుల పాటు నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారు. చంద్రబాబు లేఖపై స్పందించిన రైల్వే శాఖ తిరుపతి షిర్డీ మధ్య ప్రతిరోజూ ట్రైన్ నడిపేందుకు అంగీకరిస్తూ ప్రతి లేఖ రాసింది. తిరుపతి నుంచి షిర్డీ మధ్య సుమారు 1074 కిలోమీటర్ల రైల్వే దూరం ఉంటుంది. అయితే వివిధ ప్రాంతాలను కలుపుతూ నడుస్తున్న రైళ్లు దాదాపు 1369 నుంచి 1439 కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఈ రెండు ప్రధాన పుణ్యక్షేత్రాల మధ్య మూడు రైళ్లు అందుబాటులో ఉన్నాయి. ఇవి వారానికి ఒకటి లేదా రెండు రోజులు నడుస్తాయి. వాటిలో ప్రధానమైంది 1. %ూశ్ ాచీూ×% స్పెషల్ ఫేర్ సమ్మర్ స్పెషల్ (07637) ఇది తిరుపతి (%ూశ్%)లో ప్రారంభమై సాయినగర్ షిర్డీ వరకు నడుస్తుంది. ఇందులో ప్రయాణ సమయం సుమారు 29 గంటల 15 నిమిషాలు. ఇప్పుడు కేవలం ఆదివారం మాత్రమే అందుబాటులో ఉంది. ఇది త్వరలోనే అన్ని రోజుల్లో అందుబాటులోకి రానుంది. తిరుపతి లో ఉదయం 05:30 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 10:45 గంటలకు షిర్డీ చేరుకుంటుంది. ఈ ట్రైన్‌లో స్లీపర్ క్లాస్‌లో ప్రయాణం చేయాలంటే సుమారు ?780, 3%ూ% కోచ్ కోసం ?2000, 2%ూ% కోచ్ కోసం ?3000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ ట్రైన్ మొత్తం 31 స్టాప్‌లలో ఆగుతుంది. రేణిగుంట, కడప, గుంతకల్, సికింద్రాబాద్, నిజామాబాద్, ఔరంగాబాద్ మొదలైనవి స్టేషన్లు ఉన్నాయి. 17417 నెంబర్ గల వీక్లీ ఎక్స్‌ప్రెస్ కూడా ఉంది. ఇది తిరుపతి- షిర్డీ మధ్య కేవలం మంగళవారం మాత్రమే అందుబాటులో ఉంటుంది.

# హోరెత్తిన జనం

## కూటమి నేతల్లో ఆనందోత్సహాలు
## ఆయువుపట్టుపై టీడీపీ గురి

అనంతపురం, సెప్టెంబర్ 11, రాయలసీమపైనే కూటమి ప్రభుత్వం ఎక్కువ ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తుంది. సీమలో తమ పట్టును నిలుపుకోవాలన్న ప్రయత్నం కనపడుతుంది. మొన్నటి ఎన్నికల్లో రాయలసీమలో కూటమి సక్సెస్ అయ్యింది. వచ్చే ఎన్నికల వరకు దానిని నిలుపుకోవాలని చూస్తోంది కూటమి. అందుకే ప్రతి కార్యక్రమం ఇకనుంచి రాయలసీమ నుంచి ప్రారంభించాలని నిర్ణయించింది. టిడిపి తో పాటు జనసేన, బిజెపి సైతం రాయలసీమ పైనే ఫోకస్ పెట్టాలని స్ట్రాంగ్ గా డిసైడ్ అయ్యాయి. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అస్థిరపరిచి.. ఓటు బ్యాంకు ను మూడు పార్టీలు పొంది.. కూటమి ద్వారా లబ్ధి పొందాలన్నది ప్లాన్ గా తెలుస్తోంది. అందుకే ఈరోజు 'సూపర్ సిక్స్- సూపర్ హిట్' సభను అనంతపురంలో ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు స్పష్టమవుతోంది. రాయలసీమలో 52 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అటువంటి చోట మొన్నటి ఎన్నికల్లో 45 స్థానాలను సాధించింది కూటమి. టిడిపికి 41, బిజెపికి నాలుగు, జనసేనకు ఒక స్థానం వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం ఏడు స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. వచ్చే ఎన్నికల్లో కూడా ఆ 45 సీట్లను గెలుచుకోవడమే లక్ష్యంగా.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుంజుకోనివ్వకుండా గట్టి వ్యూహంతో ముందుకు వెళ్తోంది కూటమి. వరుస కార్యక్రమాలతో పక్కా స్కెచ్ వేసుకుంటూ ముందుకు సాగుతోందితెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడపలో మహానాడు నిర్వహించింది. టిడిపి ఆవిర్భావం తర్వాత కడపలో మహానాడు ఎప్పుడు ఏర్పాటు చేయలేదు. అటువంటిది కూటమి గెలుపుతో ఊపు మీద ఉన్న టిడిపి మొన్న వేసవిలో మహానాడు నిర్వహించి సత్తా చాటింది. తరువాత పట్టుబట్టి మరి జగన్ సొంత అసెంబ్లీ నియోజకవర్గంలోని పులివెందుల, తరువాత ఒంటిమిట్ట జడ్పిటిసి సీట్లలో గెలిచి చూపించింది. ఇక పవన్ సైతం వరుసగా రాయలసీమలోనే టూర్లు ప్లాన్ చేస్తున్నారు. చివరికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికైన మాధవ్ సైతం ప్రతి కార్యక్రమం రాయలసీమ నుండే మొదలు పెడుతున్నారు. వైసిపి ఓటు బ్యాంకు పై గురి పెట్టారని స్పష్టమవుతోంది.సీఎం చంద్రబాబు బహు వ్యూహంతో ముందుకు సాగుతున్నారు రాయలసీమ విషయంలో. ఒకవైపు పార్టీ పరంగా కార్యక్రమాలు చేపడుతూనే.. ప్రభుత్వపరంగా సీమలో ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు చేపట్టాలని చూస్తున్నారు. నామినేటెడ్ పదవుల్లో సైతం రాయలసీమకు 30 శాతం కేటాయించారు. హింద్రీ నీవా ద్వారా కుప్పంకు నీళ్లు తెప్పించారు. కడపలో ఉక్కు ప్రాజెక్టు పనులను ప్రారంభించారు. రాయలసీమలో ఎక్స్ప్రెస్ హైవేల నిర్మాణ పనులను వేగవంతం చేశారు. అమరావతి రాజధాని తో పాటు పోలవరం ను పూర్తిచేసే పనిలో పడ్డారు. అన్నింటికీ మించి రాయలసీమలో అభివృద్ధి జాడలు చూపించాలని చూస్తున్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కృత నిశ్చయంతో ఉన్నారురాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలైన చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో వైసీపీకి గతంలో పట్టు ఉండేది. 2019 ఎన్నికల్లో కేవలం ఈ నాలుగు జిల్లాల్లో టీడీపీ మూడు స్థానాలను మాత్రమే గెలుచుకోగలిగింది.. అయితే 2024 లో జరిగిన ఎన్నికల్లో రాయలసీమలో సీన్ రివర్స్ అయింది. రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో వైసీపీకి ఐదు స్థానాలు వచ్చేసరికి గగనమయింది. చిత్తూరు జిల్లాలో రెండు, కడప జిల్లాలో మూడు స్థానాలను మాత్రమే గెలుచుకోగలిగింది. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో జీరో స్థానాలకు మాత్రమే పరిమితమయింది. జగన్ సొంత జిల్లా కడపలో పది స్థానాలు ఉంటే అందులో ఏడు స్థానాల్లో కూటమి గెలుచుకోగలిగింది. రెడ్డి సామాజికవర్గం ప్రాబల్యం, ఆధిపత్యం ఉన్న చోట కూటమి పార్టీలు జెండాను ఎగురవేయగలిగాయి. అయితే ఇదే పట్టును కొనసాగించాలని కూటమి ప్రభుత్వం భావిస్తుంది. అందుకే తరచూ రాయలసీమ జిల్లాల్లో ఇటు చంద్రబాబు నాయుడు, అటు నారా లోకేశ్ లు పర్యటిస్తూ పార్టీ క్యాడర్ లోనూ, నేతల్లోనూ జోష్ తెప్పిస్తున్నారు.. మరొకవైపు కూటమి పార్టీలకి కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాల్లో మొదటి నుంచి గట్టి పట్టు ఉండటంతో పాటు వైసీపీకి తగిన బలం లేదని భావిస్తున్న కూటమినేతలు రాయలసీమలో వైసీపీ పుంజుకునే అవకాశముందని భావించి ఎక్కువగా ఆ జిల్లాల్లోనే పర్యటిస్తున్నారు. తిరుపతి, కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల్లో తరచూ పవన్ కల్యాణ్ తో పాటు బీజేపీ అధ్యక్షుడు మాధవ్ కూడా పర్యటిస్తున్నారు. ఇప్పుడు ఈరోజు భారీ బహిరంగ సభ పేరుతో రాయలసీమను టార్గెట్ చేస్తూ సభను ఏర్పాటు చేసింది. ఈ సభకు రెండు లక్షల మందిని జనాన్ని సమీకరించారు. ఈ సభకు మూడు పార్టీల అగ్రనేతలు హాజరై తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమేం అభివృద్ధి పనులు చేశామో.. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసిన విధానాన్ని వివరించి ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.

# అసెంబ్లీకి రండి తేల్చుకుందాం...

విజయవాడ, సెప్టెంబర్ 11,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు కౌంటర్ ఇచ్చారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభలో ఆయన మాట్లాడారు. మెడికల్ కళాశాల అంటే తెలియని నాయకులు కూడా వాటి గురించి మాట్లాడుతున్నాడని జగన్ పై అన్నారు. దమ్ముంటే అసెంబ్లీకి రావాలని చంద్రబాబు నాయుడు సవాల్ విసిరారు. బయట కూర్చుని రప్పా రప్పా అంటూ సరిపోదంటూ ఆయన హెచ్చరించారు. అసెంబ్లీలో మెడికల్ కళాశాలల అంశంపై చర్చకు రావాలని సవాల్ విసిరారు.భూమి ఇవ్వగానే అది మెడికల్ కాలేజీ అయిపోదని, 17 మెడికల్ కాలేజీలు ఉంటే.. ఒక్కటే పూర్తయ్యిందని చంద్రబాబు అన్నారు. గత పాలకులు మెడికల్ కాలేజీలకు పునాదులేసి వదిలేశారన్న ఆయన అందుకే తమ హయాంలో పీపీపీ విధానం తీసుకొచ్చామని తెలిపారు. మెడికల్ కాలేజీలపై అసెంబ్లీలో చర్చకు రావాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత తమదేనని చంద్రబాబు చెప్పారు. వైసీపీ ఉనికి కోల్పోతోందన్న చంద్రబాబు వైసీపీ ఆఫీసులు మూసేసి సోషల్ మీడియా ప్రచారం చేస్తోందని తెలిపారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు..తాము కాదని అన్నారు.వైసీపీ నేతలకు అసెంబ్లీకి వచ్చి చర్చించే దమ్ముందా అని సవాల్ విసిరారు. అసెంబ్లీకిరాకుండా రప్పారప్పా అంటూ రంకెలేస్తున్నారన్నారు. ఇక్కడ ఉన్నది సీబీఎన్, పవన్ కల్యాణ్ అని బెదిరింపులకు భయపడబోమని చంద్రబాబు అన్నారు. ఒంటిమిట్ట, పులివెందులలో ప్రజలు మీ బెండు తీశారన్న చంద్రబాబు నాయుడు హింసా రాజకీయాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సూపర్ సిక్స్- సూపర్ హిట్ విజయోవత్సవ సభకు అశేషంగా వచ్చిన తరలి వచ్చిన మూడు పార్టీల శ్రేణులకు, ప్రజలకు, మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యేందుకు అండగా నిలిచిన అన్నదాతకు, స్త్రీశక్తులకు, యువకిషోరాలకు వందనం అన్న చంద్రబాబు ఈ సభ రాజకీయాల కోసం, ఎన్నికల కోసం ఓట్ల కోసం కాదు. 15 నెలల పాలనలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని చెప్పడానికే ఈ సభ అని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను- సూపర్ హిట్ చేశారని చెప్పడానికే ఈ విజయోత్సవ సభ నిర్వహించామని చెప్పారుజనంలోనే తేల్చుకుంటామంటున్న జగన్‌వైసీపీ అధినేత జగన్ ఈ నెల 18వ తేదీ నుంచి జరగనున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలకు హాజరు అయ్యే అవకాశం కనిపించడం లేదు. ఆయన మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలు దీనికి అద్దం పడుతున్నాయి. అవసరమైతే తనపై అనర్హత వేటు వేసి పులివెందులకు ఉపఎన్నిక వచ్చినా పరవాలేదన్న ధోరణి ఆయనలో కనిపించింది. తాను మాత్రం ప్రతిపక్ష హోదా ఇవ్వకుంటే శాసనసభకు వచ్చినా ప్రయోజనం ఉండదని, ప్రజా సమస్యలపై ప్రస్తావించడానికి అవసరమైన తగిన సమయం తనకు దొరకదని కూడా ఆయన అన్నారు ప్రతిపక్ష నేత హోదా ఇస్తే ప్రజల సమస్యలపై శాసనసభలో ప్రస్తావించడానికి తగిన సమయం దొరుకుతుందని వైఎస్ జగన్ తెలిపారు. ప్రతిపక్ష హోదా ఇస్తే శాసనసభ పక్ష నేతకు సమానంగా సమయాన్ని ప్రతిపక్ష నేతకు స్పీకర్ సమయం ఇవ్వాల్సి వస్తుందని జగన్ అభిప్రాయపడ్డారు. అందుకే తనకు ప్రతిపక్ష హోదా అడుగుతున్నప్పటికీ ఇవ్వకపోవడానికి అదే కారణమి అన్నారు. వైసీపీని ప్రతిపక్షంగా కూడా గుర్తించడం లేదన్నారు. ఒక్కొక్క ఎమ్మెల్యేకు ఐదు నిమిషాల సమయం మాత్రమే ఇస్తామని చెబుతున్నారని అన్నారు.. దీంతో వైఎస్ జగన్ రానున్న శాసనసభ సమావేశాలకు హాజరు అయ్యేందుకు సుముఖంగా లేరని అర్థమవుతుంది. ఆరోజుల్లో అసెంబ్లీకి చంద్రబాబు రాకపోయినా ఏం చేయలేరన్నారు. ఏం చేయదలచుకున్నా ఈ మూడేళ్లు మాత్రమే చేయగలగరని, తర్వాత మాత్రం ఏమి చేస్తారని ప్రశ్నించారు. తాను కూడా నేరుగా ప్రజాందోళనలో పాల్గొంటానని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరించకుండా ఆందోళనలకు దిగుతామని తెలిపారు. రాష్ట్ర శ్రేయస్సుకోరే అన్ని రాజకీయ పార్టీలు కలసి రావాలని జగన్ పిలుపు నివ్వడంతో ఇక జగన్ నేరుగా రంగంలోకి దిగుతానని, ఉప ఎన్నికలకు తాను భయపడే ప్రసక్తి లేదని చెప్పకనే చెప్పారు.

## 250 రూపాయిలతో వైజాగ్ టూర్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 11, శాఖను సందర్శించాలనుకునేవారికి అదిరిపోయే వార్త. వైజాగ్‌లో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం డబుల్ డెక్కర్ బస్సులను అందుబాటులోకి తెచ్చింది. సీఎం చంద్రబాబు ఇటీవల రెండు డబుల్ డెక్కర్ బస్సులను ప్రారంభించారు. ఈ బస్సులలో పెద్దలు రూ.250, పిల్లలు రూ.100 చెల్లిస్తే 24 గంటలు చెల్లేలా టికెట్ ఇస్తారు. దీని సాయంతో నగరంలోని పర్యాటక ప్రాంతాలను అద్దాల బస్సులో చూస్తూ చుట్టేసే వీలుంది.సాగర తీరం విశాఖపట్నం సందర్శనకు నిత్యం ఎంతోమంది పర్యాటకులు తరలి వస్తుంటారు. చారిత్రక ప్రదేశాల నుంచి ప్రకృతి సౌందర్యాల వరకూ విశాఖ కేరాఫ్ అడ్రస్. సింహాచలం వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు కూడా ఉండటంతో.. భక్తులు కూడా విశాఖకు క్యూ కడుతుంటారు. ఇక సమీపంలోనే అరకు ఉండటంతో ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడకు విచ్చేస్తుంటారు. వర్షాకాలంలో అరకు లోయ కొత్త అందాలు సంతరించుకుంటూ ఉంటుంది. దీంతో పర్యాటకుల తాకిడి మరింత అధికంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో విశాఖ వచ్చే సందర్శకులకు ప్రత్యేక థ్రిల్ పంచేందుకు, అలాగే విశాఖలో పర్యాటక రంగం అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే విశాఖలో తాజాగా డబుల్ డెక్కర్ బస్సులను అందుబాటులోకి తెచ్చింది ప్రభుత్వం.సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా విశాఖలో పర్యాటక శాఖ రెండు డబుల్ డెక్కర్ బస్సులను పర్యాటకులు, స్థానికుల కోసం అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. ఈ డబుల్ డెక్కర్ బస్సులను ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు నడుపుతున్నారు. అద్దాల బస్సులో కూర్చుని సాగర తీరం అందాలను వీక్షించేలా ఈ డబుల్ డెక్కర్ బస్సులను ఏర్పాటు చేశారు. మొత్తం 16 కిలోమీటర్ల మేరకు ఈ బస్సులు నడుస్తున్నాయి. ఈ డబుల్ డెక్కర్ బస్సులలో పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.100 చొప్పున టికెట్ ధర నిర్ణయించారు. అయితే ఇందులో ప్రత్యేకమైన సౌకర్యం ఏమిటంటే.. ఎక్కడైనా దిగి, ఎక్కడైనా ఎక్కొచ్చు. అలాగే 24 గంటల పాటు ఈ టికెట్ చెల్లుతుంది. టికెట్ కౌంటర్లను కూడా రెండుచోట్ల ఏర్పాటు చేశారు. రుషికొండ బీచ్‌తో పాటుగా, ఆర్కే బీచ్ వద్ద టికెట్ కౌంటర్లు అందుబాటులోకి తెచ్చారు.మరోవైపు ప్రతి గంటకూ ఓ బస్సు ఉండేలా ఈ డబుల్ డెక్కర్ బస్సులను నడుపుతున్నారు. ఆర్కే బీచ్ వద్ద మొదలుపెడితే.. టీయూ142, సబ్‌మెరైన్ మీదుగా సీ హారియర్ అండ్ హెలికాప్టర్ మ్యూజియం, వైజాగ్ మ్యూజియం, వీఎంఆర్‌డీఏ పార్కుతో పాటుగా, కైలాసగిరి రోప్‌వే, తెన్నేటి పార్కు, వైజాగ్ జూ పార్కు, ఇస్కాన్ టెంపుల్, శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, రుషికొండ బీచ్ జంక్షన్, తొట్లకొండ వరకు ఈ డబుల్ డెక్కర్ బస్సులు అందుబాటులో ఉన్నాయి. ప్రతి రోజూ ఉదయం 9 నుంచి రాత్రి 7 వరకూ ఈ డబుల్ డెక్కర్ బస్సులు నడుస్తాయిమరోవైపు ముందుగా చెప్పుకున్న విధంగా ఈ డబుల్ డెక్కర్ బస్సుల నుంచి ఏ స్టాప్ వద్ద అయినా దిగొచ్చు. ఆ ప్రాంతాన్ని సందర్శించిన తర్వాత వెనకాలే వచ్చే మరో బస్సులో ఎక్కేందుకు వీలుంది. ఈ సమాచారాన్ని పర్యాటకులకు గైడ్‌లు అందిస్తారు.

## వర్మ మౌనం వెనుక వ్యూహం

కాకినాడ, సెప్టెంబర్ 11, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తోన్న కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఏ అధికారిక కార్యక్రమాల్లోనూ ఒక్క వర్మ తప్ప తెలుగు దేశం పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వం ఎందుకు కనిపించడం లేదు. దీనికి బదులు దొరకని ప్రశ్నగా పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి కనిపిస్తోంది. మన అనే భావన ఉంటే ఎంతదూరమైనా వెళ్తాం.. తీరా అక్కడకు వెళ్లాక ఎవ్వరూ పట్టించుకోకపోతే.. కనీసం పలుకరింపునకు కూడా నోచుకోకపోతే.. అక్కడ ఇమడలేని పరిస్థితి ఎదురవుతుంది.. ఆరోజు ఏదోలా సమయం గడిపి రేపన్నాక వెళ్లేందుకు కూడా ఇష్ట పడం.. సరిగ్గా ఇలానే ఉందట పిఠాపురం నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్ల పరిస్థితి. పిలవని పేరంటానికి మనదే కదా అని వెళితే కనీస గుర్తింపు లేని చోట ఇమడలేక.. అటు బయట చెప్పుకోలేక సతమతమవుతున్నారట పిఠాపురంలోని తెలుగు తమ్ముళ్లు. నియోజకవర్గ నాయకునితో చెప్పుకుందామంటే కొన్ని సందర్భాల్లో ఆయనకే ఏమీ తెలియని పరిస్థితి ఎదుర్కొంటున్నారని, ఇక ఆయన మాకే న్యాయం చేస్తాడని లోలోన మధన పడిపోతున్నారట.. పై అధిష్టానికి చెప్పుకుందామంటూ ఇదంతా కావాలనే వర్మ చేస్తున్నారా అన్న ప్రచారంతో ముందుకు అడుగు పడక తెగ ఫీల్ అయిపోతున్నారట. కేడర్ పరిస్థితి ఇలా ఉంటే ఇక టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వర్మ పరిస్థితి మరో విధంగా ఉంది. ప్రాధాన్యత లేకుండా పోయిన తెలుగు తమ్ముళ్లను సంతృప్తి పరచలేక.. మరోపక్క అధిష్టానాన్ని ప్రశ్నించలేక సంకట పరిస్థితిని ఎదుర్కొంటున్నారట. మొత్తంమీద పిఠాపురం కూటమిలో మాత్రం నివురుగప్పిన నిప్పులా ఉన్న పరిస్థితి ఎప్పుడు లావా మాదిరి ఉప్పొంగుతుందా అనేలా పరిస్థితి ఉందని అర్థం అవుతుంది..పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో తెలుగుదేశం పార్టీకి సంకట పరిస్థితి ఎదుర్కొంటుందా అన్న ప్రశ్నకు టీడీపీ కార్యకర్తలు ఔననే సమాధానం చెబుతున్నారు. ఇక్కడ జరుగుతున్నఏ అధికారిక కార్యక్రమాలకు తెలుగు తమ్ముళ్లకు ఏ కబురు ఉండటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిఠాపురంలో ఆది నుంచి టిడిపి వర్సెస్ జనసేనగానే పరిస్థితి ఉంది. తొలినాళ్లలో వర్మకు సీటు విషయంలో అలజడి రేగిన తర్వాత చంద్రబాబు హామీతో ఆయన వెనక్కి తగ్గి పవన్‌కు మద్దతు నిలిచారు. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామాలలో పవన్ వెంటే నడుస్తోన్న వర్మ పలు సందర్భాల్లో చేదు అనుభవాల్ని ఎదుర్కొన్న పరిస్థితి కనిపించింది. అయితే తన అసహనాన్ని ఏ మాత్రం బయటపడకుండా జాగ్రత్త పడ్డ వర్మ తన వెంట ఉండే పార్టీ నాయకులకు దక్కని గౌరవంపై మాత్రం చాలా అసంతృప్తిలో ఉన్నారన్నది ఆయన అనుచరుల మాట. ఇదిలా ఉంటే నియోజకవర్గంలో మాత్రం ముందునుంచీ ఉన్నట్లే టిడిపి-జనసేన మధ్య ఎడమోహం పెడమోహంగానే ఉంది పరిస్థితి. మూడు పార్టీలు కలిసి చేసిన కార్యక్రమాల్లో కనీసం పట్టుమని పది మంది టీడీపీ నాయకులు లేని విధంగా పరిస్థితి మారింది. పదవుల పంపకాల్లో అధిష్టానమే అన్ని లెక్కలు చూస్తోందని సర్ధుకు పోతున్నా.. ఆఖరికి ఎవరికి ఏ పదవి వచ్చినా సర్ధుకుపోతున్నారట. ఎందుకంటే పాలన పెత్తనంలో తమకు ఎటువంటి అవకాశం ఇవ్వడం లేదన్న నిస్తేజంలో అసలు మాకు పదవుందా.. అని ప్రశ్నిస్తూ టిడిపి నేతలు బాహాటంగా విమర్శిస్తున్నారు. దీనిపై వర్మ ఎన్నిసార్లు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో తెలుగు తమ్ముళ్లకు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది.పిఠాపురం పేరు చెబితే ప్రస్తుతం పవన్ మాటే వినిపిస్తోంది. దీంతో టిడిపిని నమ్ముకున్న వారికి కేవలం టిడిపి ప్రచార కార్యక్రమాలు తప్పితే పథకాలు, వాటి అమలకు సంబంధించి అధికారికంగా కబుర్లు రావడం లేదని టిడిపి నేతలే చెబుతున్నారు. తమ అధినాయకుడు నిత్యం టెలికాన్ఫరెన్స్ లలో కబుర్లు తప్పితే తమకు ఎటువంటి అవకాశాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో పురుషోత్తపట్నం వాటర్ పంపింగ్ ప్రారంభానికి పిఠాపురం టిడిపి ఇన్‌ఛార్జి వర్మకు ఎటువంటి కబురు రాలేదు. కొరుప్రోలు శ్రీనుకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా జనసేన నేతలే సమీక్ష నిర్వహించేశారు. దీనిపై కొరుప్రోలు శ్రీను సోషల్ మీడియాలో బాహాటంగానే ఆవేదన వ్యక్తం చేశారు. తనకు జరిగిన అవమానంపై ఓ వీడియోను విడుదల చేశారు. పాదగయలో జరిగిన సామూహిక వరలక్ష్మి వ్రతాలకు సంబంధించి ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు, జనసేన నాయకులే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# స్పోర్ట్స్ న్యూస్

## ఏం గుండెరా అది.. బుమ్రా అనుకున్నావా.. బచ్చా బౌలర్ అనుకున్నావా అదేం కొట్టుడు..






ప్రపంచ క్రికెట్‌లోనే మోస్ట్ డేంజరస్ బౌలర్ ఎవరంటే.. వందలో 90 మంది చెప్పే పేరు జస్ప్రీత్ బుమ్రా. ఫార్మాట్ ఏదైనా.. సిచ్యువేషన్ ఎలా ఉన్నా.. ఎదురుగా ఎలాంటి బ్యాటర్ ఉన్నా.. అది పాత బాలైనా, కొత్త బాలైనా.. పిచ్ ఎలా ఉన్నా.. సూపర్ బౌలింగ్‌తో బ్యాటర్లను బెంబేలెత్తించే సత్తా ఉన్న బౌలర్. అలాంటి బుమ్రాను ఎదుర్కొనేందుకు ప్రపంచంలోని ప్రతి బ్యాటర్ భయపడతాడు. కానీ, తాజాగా ఓ పసికూన జట్టు కెప్టెన్ మాత్రం బుమ్రా అంటే ఏ మాత్రం బెదురులేకుండా బ్యాటింగ్ చేశాడు. బుమ్రా వేసిన ఓ ఓవర్‌లో ఏకంగా మూడు ఫోర్లు కొట్టాడు. అవి కూడా అడ్డిగుడ్డి బ్యాటింగ్‌తో కాకుండా ప్రాపర్ క్రికెటింగ్ షాట్లతో ఆ బౌండరీలు రాబట్టాడు.ఆసియా కప్ 2025లో భాగంగా బుధవారం భారత్, యూఏఈ మధ్య జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. పసికూన యూఏఈని పూర్తిగా డామినేట్ చేస్తూ వరల్డ్ ఛాంపియన్ హోదాకు తగ్గట్లు ఆడింది. అయితే ఈ మ్యాచ్లో జస్ప్రీత్ బుమ్రా వేసిన ఇన్నింగ్స్ 6వ ఓవర్‌లో తొలి బంతికే యూఏఈ కెప్టెన్ మొహమ్మద్ వసీమ్ అద్భుతమైన బౌండరీ కొట్టాడు. ఆ తర్వాత చివరి రెండు బంతుల్లో రెండు ఫోర్లు కొట్టాడు. మొత్తంగా ఒకే ఓవర్‌లో మూడు సూపర్ బౌండరీలతో ఏకంగా 12 పరుగులు రాబట్టాడు.మొత్తం 3 ఓవర్లలు వేసిన బుమ్రా 19 పరుగులు చేసి ఒక వికెట్ తీసుకున్నాడు. అయితే 19 పరుగుల్లో బుమ్రా 12 పరుగులు ఒకే ఓవర్లో ఇచ్చాడు. మిగిలిన రెండు ఓవర్లలో కేవలం 7 రన్స్ మాత్రమే ఇచ్చాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే టాస్ గెలిచిన టీమిండియా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన యూఏఈని టీమిండియా బౌలర్లు కేవలం 57 పరుగులకే ఆలౌట్ చేశారు. ఆ తర్వాత ఛేజింగ్‌కు దిగి కేవలం 4.3 ఓవర్లలోనే ఒక్క వికెట్ కోల్పోయి 60 పరుగులు కొట్టేశారు భారత టాప్ ఆర్డర్ బ్యాటర్లు. ఓపెనర్ అభిషేక్ శర్మ యూఏఈని వణికించాడు. కేవలం 16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులతో 30 పరుగులు చేసి దడదడలాడించాడు. అలాగే గిల్ 9 బంతుల్లో 20, కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ 2 బంతుల్లో 7 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి మ్యాచ్ ముగించారు.

## ఆసియా కప్ 2025 ఇదేం దిక్కుమాలిన టోర్నీరా అయ్యా!




ఆసియా కప్ 2025 టోర్నీ జరుగుతున్న తీరుపై నెటిజన్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదేం దిక్కుమాలిన టోర్నీ అని మండిపడుతున్నారు. ఆసియా కప్ 2025 కంటే గల్లీ క్రికెట్ ఎంతో నయమని అభిప్రాయపడుతున్నారు. యూఏఈ వేదికగా మంగళవారం ప్రారంభమైన ఈ టోర్నీలో ఇప్పటి వరకు రెండు మ్యాచ్‌లు జరిగాయి. కానీ ఈ రెండు మ్యాచ్‌లు పూర్తిగా ఏకపక్షంగా ముగిసాయి. సాధారణంగా టీ20 మ్యాచ్‌లు హోరాహోరీగా సాగుతాయి. బౌండరీల మోతతో అభిమానులకు కావాల్సిన మజా లభిస్తోంది. ఆఖరి బంతి వరకు ఫలితం రెండు జట్లను ఊరిస్తోంది. కానీ ఆసియా కప్ 2025లో మాత్రం అలా జరగడం లేదు. ఇప్పటి వరకు జరిగిన రెండు మ్యాచ్‌లు పూర్తిగా సాగలేదు.ఆసియా క్వాలిఫయర్స్ టీమ్.. కనీసం 20 ఓవర్లను కూడా ఆడలేకపోతున్నాయి. అంతేకాకుండా బిగ్ నేషన్స్ మధ్య కాకుండా చిన్నదేశాల మ్యాచ్‌లతో ఈ టోర్నీని ప్రారంభించడం కూడా నెటిజన్లకు ఆగ్రహం తెప్పిస్తోంది. అఫ్గానిస్థాన్, హాంగ్ కాంగ్ మధ్య జరిగిన తొలి మ్యాచ్ పూర్తిగా ఏకపక్షంగా సాగింది. 189 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హాంగ్ కాంగ్ 94 పరుగులే చేసి ఘోర పరాజయాన్ని అందుకుంది.బుధవారం ఆతిథ్య యూఏఈతో జరిగిన మ్యాచ్ అయితే మరీ దారుణంగా ముగిసింది. ఈ టీ20 మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లు కలిపి 20 ఓవర్ల ఆట కూడా జరగలేదు. ముందుగా బ్యాటింగ్ చేసిన యూఏఈ.. భారత బౌలర్ల ధాటికి 13.1 ఓవర్లలో 57 పరుగులకే కుప్పకూలింది. 58 పరుగుల లక్ష్యాన్ని భారత్ 27 బంతుల్లోనే పూర్తి చేసింది. చిన్న దేశమే అయినా.. క్రికెట్‌పై ఉన్న అభిమానంతో ఈ మ్యాచ్‌ను చూసిన అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కనీసం 20 ఓవర్ల ఆట కూడా జరగకపోతే ఎలా? అని నిట్టూరుస్తున్నారు.అసలు ఆసియా కప్ 2025లో భారత్‌కు గట్టి పోటీనిచ్చే జట్టే కనబడటం లేదని, ఈ టోర్నీ ఆడటం బీసీసీఐ మానుకోవాలని నెటిజన్లు సూచిస్తున్నారు. ఈ టోర్నీని భారత తృతీయ శ్రేణి జట్టు కూడా గెలుస్తుందని జోస్యం చెబుతున్నారు. భారత్‌లో ఏ దేశవాళీ టీమ్ తీసుకున్నా.. హాంగ్ కాంగ్, యూఏఈ కంటే మెరుగైన ప్రదర్శన చేస్తాయని అభిప్రాయపడుతున్నారు. ఆసియా కప్ కంటే గల్లీ క్రికెట్ ఎంతో నమయని కామెంట్ చేస్తున్నారు.టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఆసియా కప్ 2025లో భారత్‌కు గట్టి పోటీనిచ్చే జట్లే లేవన్నాడు. కనీసం సౌతాఫ్రికా, భారత్-ఏ జట్లను అయినా చేర్చి ఉంటే టోర్నీ రసవత్తరంగా సాగేదని అభిప్రాయపడ్డాడు. 'ఆసియా కప్ టోర్నీని మరింత రసవత్తరంగా మార్చాలంటే చాలా మార్పులు చేయాలి. ఈ ఎడిషన్‌లో సౌతాఫ్రికా జట్టును చేర్చి ఆఫ్రో-అసియా కప్‌గా నిర్వహిస్తే బాగుండేది. కనీసం భారత్-ఏ జట్టును అయినా అదనంగా బరిలోకి దింపినా రసవత్తర పోరు ఉండేది. బంగ్లాదేశ్ గురించి ఎక్కువగా మాట్లాడలేం. ఆ జట్టులో పెద్దగా ఏమీ లేదు. ఇతర జట్ల సంగతి కూడా సరేసరి. ఇవన్నీ భారత్‌కు ఏ మాత్రం పోటీనివ్వగలవు..?చాలామంది అనుకున్నట్లుగా వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ కప్ కోసం సన్నద్ధమయ్యేందుకు ఈ టోర్నీ ఏ మాత్రం పనికిరాదు. ఇందులో పెద్ద పోటీనే ఉండదు. అఫ్గానిస్థాన్ బౌలింగ్‌ను చూశాక నాకు ఇదే అభిప్రాయం కలిగింది. ఒకవేళ భారత్‌తో మ్యాచ్‌లో 170+ పరుగుల లక్ష్యం ఎదురైతే అఫ్గాన్ ఛేదించగలదా? అసాధ్యం అనుకుంటున్నా. టీమిండియాను ఓడించాలంటే ఏ జట్టుకైనా ఆ రోజు బాగా కలిసిరావాలి. టీ20ల్లో చివరివరకూ థ్రిల్లింగ్‌గా జరుగుతాయి. కానీ, ఆసియా కప్‌లోనూ భారత్ మ్యాచ్‌లు ఏకపక్షమే.'అని అశ్విన్ పేర్కొన్నాడు.

## గంభీర్ కాదు.. అతని వల్లే ఈ అద్భుత బౌలింగ్ ప్రదర్శన: శివమ్ దూబే

బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ సహకారంతోనే తాను మెరుగైన బౌలింగ్ ప్రదర్శన చేసానని టీమిండియా పేస్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే తెలిపాడు. తన బౌలింగ్ మెరుగయ్యేందుకు ఆయన ఎంతో కృషి చేశాడని చెప్పాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా యూఏఈతో బుధవారం జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో శివమ్ దూబే(3/4) మూడు వికెట్లతో సత్తా చాటాడు.గతంలో కంటే శివమ్ దూబే బౌలింగ్ ఎంతో మెరుగైంది. స్లోయర్, ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీలతో యూఏఈ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. 2 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసిన శివమ్ దూబే 4 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు తీసాడు. ఇందులో 10 డాట్ బాల్స్ ఉండటం విశేషం. ఈ మ్యాచ్ అనంతరం తన బౌలింగ్ ప్రదర్శనపై స్పందించిన శివమ్ దూబే.. ఈ క్రెడిట్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ది కాదని, మోర్నీ మోర్కెల్‌దేనని స్పష్టం చేశాడు.తాను టీమిండియాలోకి పునరాగమనం చేసినప్పటి నుంచి మోర్నీ మోర్కెల్ తన వెంట పడ్డాడని, తన బౌలింగ్ మెరుగయ్యేలా కీలక సలహాలు ఇచ్చాడని తెలిపాడు. గౌతమ్ గంభీర్, సూర్యకుమార్ యాదవ్ కూడా తాను బౌలింగ్ చేయాల్సి ఉంటుందని ముందే చెప్పారన్నాడు.'నేను భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చినప్పటి నుంచి నా బౌలింగ్‌పై మోర్నీ మోర్కెల్ వర్క్ చేశాడు. ప్రత్యేకంగా నాకు కొన్ని సలహాలు ఇచ్చాడు. వాటిపై నేను వర్క్ చేశాను. ఆఫ్ స్టంప్‌కు కొద్దిగా వెలుపల ఉండే లైన్‌లో బౌలింగ్ చేయాలని చెప్పాడు. నా స్లో డెలివరీని మెరుగుపరచడానికి నా రన్నప్‌ను కొద్దిగా మార్చడు. నా బౌలింగ్ జట్టుకు కీలకం అవుతుందని కెప్టెన్, కోచ్ నాకు చెప్పారు.గత రెండు నెలలుగా నా ఫిట్‌నెస్‌పై చాలా వర్క్ చేశాను. నా బ్యాటింగ్ విషయానికొస్తే మిడిల్ ఓవర్లలో హిట్టింగ్ చేయడం నా బాధ్యత. గత కొన్నేళ్లుగా బౌలర్లు షార్ట్ బాల్స్‌తో నన్ను టార్గెట్ చేశారు. అయితే నేను నా షాట్లను మెరుగుపర్చుకున్నాను.'అని శివమ్ దూబే చెప్పుకొచ్చాడు. యూఏఈపై గెలిచిన భారత్.. ఆదివారం జరిగే మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడనుంది.




## భారత్‌తో మ్యాచ్‌కు ముందే పాక్‌కు షాక్.. కెప్టెన్ సల్మాన్‌కు గాయం..!





దుబాయి వేదికగా ఆసియాకప్ మొదలైంది. టోర్నీలో పాకిస్తాన్ ఇప్పటి వరకు మ్యాచ్ ఆడకముందే ఆ జట్టుకు షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ సల్మాన్ అఘా గాయపడ్డాడు. సల్మాన్ మెడ కండరాలతో బాధపడుతున్నాడని.. దాంతో నెక్ బ్రేస్ ధరించాల్సి వచ్చిందని చెబుతున్నారు. దాంతో సల్మాన్ ప్రాక్టీస్ సెషన్‌లకు దూరంగా ఉన్నాడు. సల్మాన్ గాయంతో పాక్ టీమ్ మేనేజ్‌మెంట్ ఆందోళనకు గురవుతున్నట్లు సమాచారం. ఆదివారం భారత్‌తో హై వోల్టేజ్ మ్యాచ్ జరుగనున్నది. ఈ మ్యాచ్‌కు ముందు పాకిస్తాన్ సెప్టెంబర్ 12న ఒమన్‌తో తలపడనున్నది. ఈ మ్యాచ్‌లో అఘా ఆడుతాడా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.అయితే, పాకిస్తాన్ బోర్డు గాయం తీవ్రమైందేమీ కాదని.. కేవలం ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. గాయం చిన్నదేనని.. త్వరలోనే పూర్తి ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంటాడని చెప్పారు. కీలక మ్యాచ్‌ల వరకు కెప్టెన్ ఫిట్ అవుతాడని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తున్నది. సల్మాన్ అఘా ప్రస్తుతం పాకిస్తాన్ క్రికెట్ జట్టులోని యువ జట్టుకు నాయకత్వం వహిస్తున్నారు. బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్ వంటి సీనియర్ ఆటగాళ్ల నిష్క్రమణ తర్వాత.. జట్టు బాధ్యతలను సల్మాన్‌కు అప్పగించారు. కోచ్ మైక్ హెస్సన్ నాయకత్వంలో జట్టు కోలుకుంటుంది.సల్మాన్‌తో పాటు ఫఖర్ జమాన్ జట్టుల్లో సీనియర్ బ్యాట్స్‌మెన్. టోర్నీ ప్రారంభానికి ముందు జరిగిన విలేకరుల సమావేశంలో సల్మాన్ మాట్లాడుతూ.. తాము మంచి క్రికెట్ ఆడుతున్నామని.. టీమ్ జట్టుగా ప్రదర్శని ఇస్తోందని తెలిపాడు. ఆసియా కప్ కోసం ఆటగాళ్లు అందరూ ఉత్సాహంగా ఉన్నారని తెలిపాడు. ఆసియా కప్‌లో భారత్ ఫేవరెట్ జట్టేనా? అని ప్రశ్నించగా.. టీ20 క్రికెట్‌లో ఏ జట్టు ఫేవరెట్ కాదని సల్మాన్ చెప్పుకొచ్చాడు. ఒకటి రెండు ఓవర్లలోనే మ్యాచ్ గమనాన్ని మార్చవచ్చని పేర్కొన్నాడు. అయితే, ఆసియా కప్‌కు ముందు యూఏఈలో జరిగిన ముక్కోణపు సిరీస్‌లో పాకిస్తాన్ జట్టు ఆఫ్ఘనిస్తాన్‌ను 75 పరుగుల తేడాతో ఓడించి టైటిల్‌ను గెలుచుకుంది. ఆసియా కప్‌లో పాకిస్తాన్ గ్రూప్ దశలో భారత్, యూఏఈ, ఒమన్‌లతో తలపడనున్నది.

## ప్రభుత్వం నుంచి ఒత్తిడి.. సెర్బియాను వీడి గ్రీస్‌కు షిఫ్ట్ అయిన జకోవిచ్..!



సెర్బియా స్టార్, 24 సార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ అయిన నోవాక్ జకోవిచ్ సెర్బియా ను వీడినట్లు తెలుస్తోంది. ఆయన గ్రీస్ కు మకాం మార్చినట్లు సమాచారం. ఇప్పటికే తన ఫ్యామిలీని అక్కడికి షిఫ్ట్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. సెర్బియాలో ప్రభుత్వ అనుకూల వర్గాల నుంచి పెరుగుతున్న ఒత్తిడి కారణంగానే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సదరు కథనాలు వెల్లడిస్తున్నాయి.మీడియా రిపోర్ట్స్ ప్రకారం.. గత డిసెంబర్‌లో నోవి సాడ్‌లోని రైల్వే స్టేషన్‌లో జరిగిన విషాద సంఘటనతో సెర్బియాలో నిరసనలు చెలరేగాయి. దీని ఫలితంగా దాదాపు 16 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో నిరసనకారులు వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ అవినీతిని నిరసిస్తూ, రాజకీయ సంస్కరణలకు పిలుపునిస్తూ విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. సెర్బియా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులకు జకోవిచ్ బహిరంగంగా మద్దతు ప్రకటించారు.బెల్‌గ్రేడ్ బాస్కెట్‌బాల్ గేమ్‌లో 'స్టూడెంట్స్ ఆర్ ఛాంపియన్స్' అని ఉన్న స్వెట్టర్‌ను ధరించి మద్దతు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను కూడా సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అప్పటి నుంచి అతడిపై ప్రభుత్వం నుంచి తీవ్ర స్థాయిలో ఒత్తిడి వచ్చింది. ఈ కారణంతో తన సొంత దేశాన్ని వదిలి వెళ్లిపోవాలని జకోవిచ్ నిర్ణయించుకున్నట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి.ఇందులో భాగంగానే గ్రీస్‌కు తన ఫ్యామిలీని షిఫ్ట్ చేసినట్లు తెలిసింది. గ్రీకు రాజధానిలో ఓ ఇంటిని కూడా జకోవిచ్ కొనుగోలు చేసినట్లు సదరు కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇక ఇప్పటికే గ్రీక్ గోల్డెన్ వీసాకు జకోవిచ్ దరఖాస్తు చేసినట్లు సమాచారం. ఏథెన్స్ (ంబిష్ట్రవనిబ)లోని సెయింట్ లారెన్స్ కాలేజీ లో తన పిల్లలు స్టెఫాన్, తారా కోసం అడ్మిషన్లు కూడా తీసుకున్నట్లు సమాచారం.

## వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ సెమీస్‌లోకి పూజా రాణి

వార్సా: ఇండియన్ బాక్సర్ పూజా రాణిప్రపంచ చాంపియన్‌షిప్ పోటీల్లో పతకాన్ని ఖాయం చేసుకున్నది. మహిళల 80 కేజీల విభాగంలో ఆమె సెమీఫైనల్లోకి ప్రవేశించింది. దీంతో పూజా రాణికి మెడల్ దక్కడం అనివార్యం కానున్నది. క్వార్టర్స్‌లో పోలాండ్ క్రీడాకారిణి ఎమిలియా కోటెర్స్‌కాను చిత్తు చేసి పూజా విజయాన్ని నమోదు చేసింది. ఈ పోటీల్లో తొలి రౌండ్‌లో 34 ఏళ్ల పూజాకు బై దక్కింది. అయితే అనుభవం ఉన్న పూజా.. క్వార్టర్స్‌లో టీనేజర్ ఎమిలియాపై 3-2 తేడాతో విక్టరీ సొంతం చేసుకున్నది. గురువారం రాత్రి ఈ బౌట్ జరిగింది. 80 కేజీల విభాగంలో ఫైట్‌ను నాన్ ఒలింపిక్ వెయిట్ కేటగిరీగా భావిస్తారు. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో మొత్తం 12 మంది బాక్సర్లు ఈ కేటగిరీలో పోటీపడుతారు. ఈ పోటీల్లో ఇప్పటికే రెండు మెడల్స్ ఖాయం అయ్యాయి. జాస్మిన్ లాంబోరియా, నుపుర్ షీరాన్ బాక్సర్లకు మెడల్స్ దక్కనున్నాయి. ఆ ఇద్దరు కూడా సెమీస్‌లోకి ప్రవేశించారు. పురుషుల కేటగిరీలో భారత్‌కు తీవ్ర నిరాశ ఎదురైంది. అభినాశ్ జామ్‌వాల్ 65 కేజీల విభాగంలో క్వార్టర్స్‌లో ఓడారు. గత ఏడాది జరిగిన వరల్డ్ చాంపియన్‌షిప్ టోర్నీలో మహిళల విభాగంలో ఇండియాకు నాలుగు స్వర్ణ పతకాలు దక్కాయి. నీతూ ఘూంగాస్, నిఖ్కత్, లవ్లీనా బోర్గోహెయిన్, సావేతి బోరా ఇండియాకు పతకాలను అందించారు.



# ఖాళీ కడుపుతో పండ్ల రసాలు తాగుతున్నారా? మీకు పొంచి ఉన్న ప్రమాదం ఏమిటో తెలుసా?



జ్యూస్ అంటే ఇష్టపడనివారుండరు. పండ్లు, కూరగాయల నుండి తీసిన జ్యూస్ ను తాగుతుంటాం. ఇవి రుచికరమైనది మాత్రమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే చాలా మంది ఉదయం లేవగానే పరగడుపున పండ్ల రసం తాగడం ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. అయితే, ఇది అందరికీ ఒకేలా ఉండకపోవచ్చు. కొన్ని సందర్భాల్లో ఇది ఆరోగ్య సమస్యలకు కూడా దారితీయవచ్చు. పరగడుపున పండ్ల రసం తాగడం వల్ల కలిగే లాభాలు, వచ్చే సమస్యల గురించి వివరంగా తెలుసుకుందాం. పరగడుపున పండ్ల రసం తాగడం వల్ల కలిగే లాభాలు: పండ్ల రసాలలో విటమిన్లు (విటమిన్ సి, విటమిన్ ఎ, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. పరగడుపున తీసుకోవడం వల్ల శరీరం వీటిని సులభంగా గ్రహిస్తుంది. పండ్లలో ఉండే సహజ చక్కెరలు తక్షణ శక్తిని అందిస్తాయి. ఉదయం పరగడుపున పండ్ల రసం తాగడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చు. విటమిన్ సి వంటి యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. పండ్ల రసంలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. కొన్ని పండ్ల రసాలు ( బొప్పాయి రసం) జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. "బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!" పరగడుపున పండ్ల రసం తాగడం వల్ల వచ్చే సమస్యలు: అయితే కొన్ని పండ్ల రసాలు ఉదయాన్నే తాగడం వల్ల ఆరోగ్యానికి చేటు చేస్తుంది. సిట్రస్ పండ్లు (నారింజ, నిమ్మ, ద్రాక్ష) వంటివి పరగడుపున తీసుకోవడం వల్ల అసిడిటీ, గుండెల్లో మంట వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఖాళీ కడుపుతో ఆమ్లత్వం ఎక్కువగా ఉండే పండ్ల రసాలు తీసుకోవడం వల్ల కడుపులో గ్యాస్, నొప్పి, అసౌకర్యం కలుగుతాయి. పండ్ల రసంలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. పరగడుపున తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి లేదా డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉన్నవారికి సమస్యలను కలిగిస్తుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, పరగడుపున పండ్ల రసం తాగడం వల్ల శరీరం పోషకాలను సరిగ్గా శోషించుకోలేకపోవచ్చు. పండ్ల రసంలో ఉండే ఆమ్లాలు దంతాల ఎనామిల్‌ను దెబ్బతీస్తాయి. కొన్నిసార్లు పరగడుపున పండ్ల రసం తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు వంటి సమస్యలు కూడా వస్తాయి. ముఖ్యంగా కలుషితమైన పండ్ల రసం తాగితే ఇలాంటి సమస్యలు వస్తాయి. "గుట గుట ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగేస్తున్నారా? అయితే మీకు వచ్చే భయంకమైన జబ్బులు ఇవే?'పండ్ల రసాలు మంచివి? అన్ని పండ్ల రసాలు పరగడుపున తాగడానికి అనుకూలం కావు. కొన్ని పండ్ల రసాలు ఇతరుల కంటే సురక్షితమైనవి. వాటిల్లో సొరకాయ రసం తీసుకోవడం వల్ల కడుపుని చల్లబరుస్తుంది , అసిడిటీని తగ్గిస్తుంది. పుచ్చకాయ రసం శరీరానికి నీటిని అందిస్తుంది. వేసవిలో చాలా మంచిది. క్యారెట్ రసం విటమిన్ ఎ, ఇతర పోషకాలను అందిస్తుంది. ఏ పండ్ల రసాలు తాగకూడదు? జనీబీ ఓజీఎ ఒశ్రీబనీ ఒతిఎవ "మద్యం బాబులు జర జాగ్రత్త.. ఇవి తింటే ఇంక అంతే..!" సిట్రస్ పండ్ల (నారింజ, నిమ్మ, ద్రాక్ష ) రసాలు తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. వీటిలో ఆమ్లత్వం ఎక్కువగా ఉండటం వల్ల అసిడిటీ వచ్చే అవకాశం ఉంది. పైనాపిల్ రసం కూడా అసిడిక్‌గా ఉంటుంది. కడుపులో మంటను కలిగిస్తుంది. ఎలా తీసుకోవాలి? పరగడుపున పండ్ల రసం తాగడం వల్ల కొన్ని లాభాలు ఉన్నప్పటికీ, కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. కాబట్టి, మీ శరీరాన్ని అర్థం చేసుకొని, సరైన పండ్ల రసాన్ని సరైన మోతాదులో తీసుకోవడం మంచిది. పండ్ల రసంలో నీళ్లు కలపడం వల్ల దాని గాఢత తగ్గుతుంది. అసిడిటీ సమస్యలు తక్కువగా ఉంటాయి. పండ్ల రసానికి బదులు పండ్లను నేరుగా తినడం మంచిది. దీనివల్ల ఫైబర్ కూడా లభిస్తుంది. మీకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, పరగడుపున పండ్ల రసం తీసుకోవడానికి ముందు వైద్యుడిని సంప్రదించండి.

# 40 ఏళ్ళు దాటినా బరువు పెరగకుండా ఉండాలంటే ఇవి తినండి!

40 సంవత్సరాలు దాటిన తర్వాత మానవ శరీరంలో మార్పులు మొదలవుతాయి. ముఖ్యంగా మహిళలలో అయితే జీవన విధానంలో మార్పుల వల్ల కానీ బరువు పెరుగుతూ ఉంటారు. సరైన శారీరక వ్యాయామ లేకపోవడం, మంచి ఆహారపు అలవాట్లు లేకపోవడం వల్ల ఈ వయసులో అనేక అనారోగ్య సమస్యలు మహిళలను వేధిస్తాయి. అయితే 40సంవత్సరాల వయసులో ఆహారంపైన సరైన దృష్టి పెట్టి ఆహార నియమాలు పాటించడం వల్ల



ఆరోగ్యంగా జీవించవచ్చని డైటీషియన్లు చెబుతున్నారు. 40 ఏళ్ళ తర్వాత మహిళల ఆరోగ్యంలో మార్పులు 40 ఏళ్ల తర్వాత తీసుకోవలసిన ఆహార పదార్థాలు ఏమిటి? ముఖ్యంగా మహిళలు ఎటువంటి ఆహారాన్ని తింటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందో ప్రస్తుతం తెలుసుకుందాం. 40 ఏళ్లు దాటిన తర్వాత హార్మోన్లు నిదానంగా తగ్గుతూ వస్తాయి. ఈ సమయంలో మహిళల శరీరంలో అనేక మార్పులు జరుగుతాయి. నిద్రలో చెమటలు పట్టి ఉన్నట్టుండి మెలకువ వస్తుంది. ఈ విధంగా తరచూ జరగడం వల్ల మహిళల దినచర్యపైన ప్రభావం పడుతుంది. "ఆర్థిక సంస్కర్త మన్మోహన్ ఆస్తులు, అప్పుల లెక్కలు..!!" 40 ఏళు దాటాక ఇవి తప్పక తినాలి విపరీతమైన చిరాకు, కోపం, అసహనం వంటివి ఈ వయసులో మహిళలకు సర్వసాధారణంగా వస్తాయి. ఇక ఈ సమస్యలను అధిగమించడానికి ముఖ్యంగా ఆహారం పైన శ్రద్ధ వహించాలి. 40సంవత్సరాలు దాటిన తర్వాత మహిళలు ఎక్కువగా పండ్లు తినాలి. నారింజ, ద్రాక్ష, బత్తాయి వంటి పండ్లలో శరీరానికి కావలసిన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పండ్లలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్ సి తదితర పోషకాలు మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి దోహదం చేస్తాయి. సబ్జా గింజలు ఆహారంలో తీసుకుంటే బెస్ట్ రిజల్ట్స్ శారీరక బరువును నియంత్రించడమే కాకుండా రోగనిరోధక శక్తిని కూడా పెంపొందిస్తాయి. మెదడు పనితీరును కూడా మెరుగుపరుస్తాయి. చర్మ ఆరోగ్యానికి కూడా ఈ ఆహారాలు ఎంతగానో దోహదం చేస్తాయి. 40 ఏళ్ల వయసు దాటిన మహిళలు ప్రతిరోజు సబ్జా గింజలను తీసుకోవడం ఎంతో మంచిది. సబ్జా గింజలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ప్రోటీన్లు, ఒమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ మహిళల ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. పురుడుపోసుకున్న కొత్త తరం ఓవవబిఎగ్స్ తో మహిళలకు ఆరోగ్యం క్రమం తప్పకుండా కోడిగుడ్లు తినడం కూడా మహిళలకు ఎంతో మంచిది. ఎగ్స్ లో ఉన్న ప్రోటీన్లు బ్యాడ్ కొలెస్ట్రాల్ ను కంట్రోల్ చేస్తాయి. దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడకుండా కాపాడుతాయి. అందుకే మహిళలు 40 సంవత్సరాల వయసు దాటిన తర్వాత తీసుకునే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. పైన పేర్కొన్న ఆహారాలను తీసుకుంటే ఖచ్చితంగా మన శరీర బరువును అదుపులో ఉంచుకోవడమే కాకుండా ఆరోగ్యంగా ఉండడానికి దోహదం చేస్తుంది.

# రొయ్యలు తిన్న తర్వాత వీటిని ఎట్టిపరిస్థితుల్లో తినొద్దు.. తిన్నారో..!

రొయ్యలు పోషక పదార్థాలతో నిండిన సముద్ర ఆహారం. ఇవి ప్రోటీన్లు, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ బి12, జింక్, సెలీనియంతో పుష్కలంగా ఉండి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అయితే, రొయ్యలు తిన్న తరువాత కొన్ని ఆహారాలను తినడం వల్ల శరీరంలో సమస్యలు తలెత్తవచ్చు. ఈ సమస్యలు ప్రధానంగా ఆహార సంపర్కాల వల్ల లేదా రసాయన చర్యల వల్ల వస్తాయి. కాబట్టి, రొయ్యలు తిన్న తరువాత తినకూడని ఆహారాల గురించి అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమైంది. రొయ్యలు తిన్న తర్వాత తినకూడని ఆహారాలు: పాల ఉత్పత్తులు: రొయ్యలు తిన్న వెంటనే పాలు, పెరుగు, వెన్న, చీజ్ వంటి పాల ఉత్పత్తులు తీసుకోకూడదు. రొయ్యలలో ప్రోటీన్లు , పాల ఉత్పత్తులలో కాల్షియం ఉంటాయి. ఇవి రెండు కలిసినప్పుడు కడుపులో అసౌకర్యం, అజీర్ణం, గ్యాస్, కడుపు నొప్పి మరియు వాంతులు వంటి సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు ఇది తీవ్రమైన అలెర్జీ ప్రతిచర్యలకు కూడా దారితీయవచ్చు. "మినప గారెలు, కొచ్చరి చట్నీ కలిపి తింటున్నారా? " సిట్రస్ పండ్లు: నిమ్మ, నారింజ, ద్రాక్ష, ఇతర సిట్రస్ పండ్లను రొయ్యలు తిన్న తర్వాత తీసుకోకూడదు. సిట్రస్ పండ్లలో ఆమ్లాలు ఉంటాయి, ఇవి రొయ్యలలోని ప్రోటీన్లతో చర్య జరిపి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. కడుపు నొప్పి, వికారం, వాంతులు వంటి సమస్యలు ఎదురవుతాయి. పిండి పదార్థాలు: రొయ్యలు తిన్న తర్వాత అధికంగా పిండి పదార్థాలు ఉన్న ఆహారాలైన పాస్తా, బ్రెడ్, బంగాళాదుంపలు, బియ్యం వంటివి తీసుకోకూడదు. ఇవి జీర్ణక్రియను నెమ్మదింపజేస్తాయి. కడుపులో అసౌకర్యాన్ని కలిగిస్తాయి. పిండి పదార్థాలు , రొయ్యలు ఒకేసారి జీర్ణం కావడం కష్టం కావచ్చు. దీనివల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలు వస్తాయి. ఖీవఇనీఎఎవనిటవట "ఇన్నర్ వేర్స్ ఎక్కువ కాలం వాడుతున్నారా? వాటితో వచ్చే సమస్యలు ఏమిటి?" తీపి పదార్థాలు: రొయ్యలు తిన్న వెంటనే స్వీట్లు, చాక్లెట్లు , ఇతర తీపి పదార్థాలు తినకూడదు. చక్కెర జీర్ణక్రియను నెమ్మదింపజేస్తుంది. కడుపులో గ్యాస్ , అసౌకర్యాన్ని కలిగిస్తుంది. చల్లటి పానీయాలు: రొయ్యలు తిన్న తర్వాత చల్లటి పానీయాలు, ముఖ్యంగా సోడాలు, కూల్ డ్రింక్స్ తీసుకోకూడదు. చల్లటి పానీయాలు జీర్ణక్రియను మందగింపజేస్తాయి . కడుపులో అసౌకర్యాన్ని కలిగిస్తాయి. పుల్లని ఆహారాలు: ఊరగాయలు, ఇతర పుల్లని ఆహారాలను రొయ్యలు తిన్న తర్వాత తీసుకోకూడదు. ఇవి కడుపులో ఆమ్లత్వాన్ని పెంచుతాయి. జీర్ణ సమస్యలను కలిగిస్తాయి.'చికెన్, మటన్ లివర్ తింటున్నారా? అందులో ఏముందో తెలుసా?" వేయించిన ఆహారాలు: రొయ్యలు తిన్న తర్వాత మళ్ళీ నూనెలో వేయించిన ఆహారాలు తీసుకోకూడదు. ఇది జీర్ణక్రియకు మరింత భారం కలిగిస్తుంది . కడుపులో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఎందుకు ఈ ఆహారాలు తీసుకోకూడదు? రొయ్యలలో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి, ఇవి జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుంది. పైన పేర్కొన్న ఆహారాలు కూడా జీర్ణక్రియకు ఎక్కువ సమయం తీసుకుంటాయి . రొయ్యలతో చర్య జరిపి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. అందుకే రొయ్యలు తిన్న తర్వాత కొంత సమయం వరకు ఈ ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది. ఎంత సమయం విరామం తీసుకోవాలి? రొయ్యలు తిన్న తర్వాత కనీసం 2-3 గంటల వరకు పైన పేర్కొన్న ఆహారాలు తీసుకోకపోవడం మంచిది.

# గుట గుట ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగేస్తున్నారా? అయితే మీకు వచ్చే భయంకమైన జబ్బులు ఇవే?

ప్లాస్టిక్ మానవ జీవితంలో భాగమైంది. ముఖ్యంగా ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం సౌలభ్యంగా ఉంటుంది. తాగడానికి, ఎక్కడికైనా తీసుకెళ్లేందుకు సులభంగా ఉంటుంది. అయితే ప్లాస్టిక్ బాటిళ్లలో నీళ్లు తాగడం ఆరోగ్యానికి హానికరం అని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ప్లాస్టిక్ బాటిళ్ల తయారీలో ఉపయోగించే రసాయనాలు నీటిలో కరిగిపోయి. ఆ నీటిని తాగడం ద్వారా మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. దీనివల్ల అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కనుక దీనిని దీర్ఘకాలిక ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా పరిమితంగా వాడటం మంచిది. రసాయనాలు నీటిలో కలవడం: ప్లాస్టిక్ బాటిళ్లలో వంటి హానికరమైన రసాయనాలు ఉంటాయి. ఇవి నీటిలో కరిగిపోయి, ముఖ్యంగా వేడి వాతావరణంలో లేదా బాటిల్ ఎండలో ఉన్నప్పుడు ఎక్కువగా విడుదలవుతాయి. ఈ రసాయనాలు మన శరీరంలోకి ప్రవేశించి హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తాయి. ఒశ్రీబనీ ఖీవజీట "బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!" మైక్రోప్లాస్టిక్స్ మరియు నానోప్లాస్టిక్స్: ప్లాస్టిక్ బాటిళ్లు కాలక్రమేణా చిన్న చిన్న కణాలుగా విడిపోతాయి. వీటినే మైక్రోప్లాస్టిక్స్ మరియు నానోప్లాస్టిక్స్ అంటారు. ఈ కణాలు నీటిలో కలిసి, ఆ నీటిని తాగడం ద్వారా మన శరీరంలోకి చేరుతాయి. నానోప్లాస్టిక్స్ మైక్రోప్లాస్టిక్స్ కంటే చాలా చిన్నవి కాబట్టి, అవి నేరుగా రక్తప్రవాహంలోకి ప్రవేశించి వివిధ అవయవాలకు చేరుకోగలవు. వీటి ప్రభావంపై ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయి, కానీ ఇవి ఆరోగ్యానికి హానికరమని భావిస్తున్నారు. రసాయనాలు నీటిలో కలవడం: ప్లాస్టిక్ బాటిళ్లల, వంటి హానికరమైన రసాయనాలు ఉంటాయి. ఇవి నీటిలో కరిగిపోయి, ఆ నీటిని తాగడం ద్వారా మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. ముఖ్యంగా వేడి వాతావరణంలో లేదా బాటిల్ ఎండలో ఉన్నప్పుడు ఈ రసాయనాలు ఎక్కువగా విడుదలవుతాయి. ఈ రసాయనాలు మన శరీరంలోకి ప్రవేశించి హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తాయి.పురుడుపోసుకున్న కొత్త తరం5 5 దీనిలోని ఃఖం హార్మోన్ల వ్యవస్థను దెబ్బతీస్తుంది, ముఖ్యంగా ఈస్ట్రోజెన్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది. దీనివల్ల పునరుత్పత్తి సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది. అంతే కాకుండా దీనిలోని కూడా హార్మోన్ల వ్యవస్థను దెబ్బతీస్తాయి, పురుషులలో స్పెర్మ్ కౌంట్ తగ్గిస్తాయి , పునరుత్పత్తి సమస్యలను కలిగిస్తాయి. ఒవజీట, అనేవి నాడీ వ్యవస్థను, కిడ్నీలను దెబ్బతీస్తాయి మరియు ఇతర ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. "వైద్యులు గుండెకు ఆపరేషన్ ఎలా చేస్తారో తెలుసా?" మైక్రోప్లాస్టిక్స్: ప్లాస్టిక్ బాటిళ్లు ఉపయోగించడం వల్ల మైక్రోప్లాస్టిక్స్ సమస్య కూడా వస్తుంది. ప్లాస్టిక్ చిన్న చిన్న కణాలుగా విడిపోయి నీటిలో కలుస్తాయి. ఈ మైక్రోప్లాస్టిక్స్ ను తాగడం ద్వారా మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. వీటి ప్రభావంపై ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయి, కానీ ఇవి శరీరంలోని వివిధ అవయవాలకు చేరి ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయని భావిస్తున్నారు. రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం: ప్లాస్టిక్ బాటిళ్ల నుండి విడుదలయ్యే రసాయనాలు



రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తాయి. దీనివల్ల ఇన్ఫెక్షన్లు , ఇతర రోగాల బారిన పడే అవకాశం పెరుగుతుంది. జీర్ణ సమస్యలు: ప్లాస్టిక్ బాటిళ్లలో నిల్వ ఉంచిన నీటిని తాగడం వల్ల జీర్ణ సమస్యలు కూడా వస్తాయి. కొన్ని రకాల ప్లాస్టిక్ బాటిళ్లలో ఉండే రసాయనాలు కడుపు నొప్పి, వికారం, వాంతులు , ఇతర జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. జనీబీ ఓజీఎ ఒశ్రీబనీ ఒతిఎవ "మద్యం బాబులు జర జాగ్రత్త.. ఇవి తింటే ఇంక అంతే..!" క్యాన్సర్ ప్రమాదం: కొన్ని పరిశోధనల ప్రకారం, ప్లాస్టిక్ బాటిళ్లలో ఉండే రసాయనాలు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ , ఇతర రకాల క్యాన్సర్లకు కారణమవుతాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. పర్యావరణానికి హాని: ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగం పర్యావరణానికి కూడా హానికరం. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో , సముద్రాలలో పేరుకుపోయి కాలుష్యాన్ని పెంచుతాయి. ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయాలు: ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయాలు గ్లాస్ బాటిళ్లను ఉపయోగించవచ్చు. ఇవి ఆరోగ్యానికి, పర్యావరణానికి మంచివి. వీటిలో రసాయనాలు ఉండవు , వీటిని తిరిగి ఉపయోగించవచ్చు. స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లు కూడా మంచి ప్రత్యామ్నాయం. ఇవి ధృడంగా ఉంటాయి. వీటిలో రసాయనాలు ఉండవు. రాగి బాటిళ్లు నీటిని శుద్ధి చేస్తాయి. ఆరోగ్యానికి కూడా మంచివి. ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగాన్ని తగ్గించడం ద్వారా మన ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు.

# మామిడి ఆకుల్లో దాగి ఉన్న రహస్యం ఏంటో తెలుసా..?

మామిడి పండు మనందరికీ ఇష్టమే కదా! కానీ, మామిడి ఆకుల గురించి ఎంత తెలుసు? మామిడి ఆకులు కేవలం చెట్టుకు ఆహారాన్ని ఇచ్చేవి కాదు. వీటిలో అనేక ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. మామిడి ఆకుల ప్రయోజనాలు: మామిడి ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ మామిడి ఆకుల టీ తాగడం వల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది.మామిడి ఆకులు రక్తపోటును తగ్గించి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.మామిడి ఆకులు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. జీర్ణకోశ సంబంధిత సమస్యలున్నవారు మామిడి ఆకుల టీ తాగవచ్చు.మామిడి ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని విషతుల్యత నుండి రక్షిస్తాయి.మామిడి ఆకులు జీవక్రియ రేటును పెంచి బరువు తగ్గడానికి సహాయపడతాయి. ఒశ్రీబనీ ఖీవజీట "తలవెంట్రుకులు కిలో ధరెంత తెలుసా..?" మామిడి ఆకులను ఎలా ఉపయోగించాలి? మామిడి ఆకులను నీటిలో మరిగించి టీలా తాగవచ్చు. మామిడి ఆకులను నీటిలో మరిగించి ఆ నీటిని కషాయంగా తాగవచ్చు.మామిడి ఆకులను మెత్తగా రుబ్బి పేస్ట్ చేసి చర్మంపై రాసుకోవచ్చు.మామిడి ఆకులు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. అయితే, వీటిని ఉపయోగించే ముందు డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. ముఖ్యమైన విషయాలు: మామిడి ఆకులను ఉపయోగించే ముందు డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.అలర్జీ ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి.అధిక మోతాదులో తీసుకోవడం వల్ల దుష్ప్రభావాలు కలగవచ్చు. గమనిక: ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే వైద్యుని సలహా తీసుకోవడం మంచిది.





# సినిమా





## 51 ఏజ్‌లో 'మసాలా' పిక్స్ అదుర్స్

బుల్లి తెరపై ఎంట్రీ ఇచ్చి హిందీ ప్రేక్షకులను మెప్పించిన మలైకా అరోరా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చి పలు ఐటెం సాంగ్స్‌ను చేసింది. మలైకా అరోరా అనగానే ఐటెం సాంగ్స్ గుర్తుకు వచ్చే స్థాయిలో ఆమె చేసిన పాటలు హిట్ అయ్యాయి. 1998లో చేసిన చయ్య చయ్య సాంగ్ ఇప్పటికీ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది అనడంలో సందేహం లేదు. తెలుగులో ఈమె చేసిన కెవ్వు కేక పాట ఐదేళ్ల పాటు తెగ వైరల్ అయింది. అన్ని చోట్ల ఆ పాట గురించి చర్చ, ఎక్కడ చూసినా మలైకా అరోరా డాన్స్ గురించి కామెంట్స్. ఆ స్థాయిలో తన డాన్స్‌తో, అందంతో మెప్పించిన మలైకా అరోరా ఇప్పుడు సినిమాలకు కాస్త దూరంగా ఉంటుంది. కానీ సోషల్ మీడియాలో తన అందాల ఆరబోతతో మాత్రం రెచ్చి పోతూనే ఉంది. ఇటీవలే అయిదు పదుల వయసు క్రాస్ చేసిన మలైకా ఇప్పటికీ పాతికేళ్ల పడుచు అమ్మాయిలా కనిపిస్తూ ఉంటుంది. మలైకా అరోరా మ్యాగజైన్ ఫోటో షూట్ సాధారణంగా మ్యాగజైన్‌లపై యంగ్ స్టార్ హీరోయిన్స్ ఫోటోలు ఎక్కువగా చూస్తూ ఉంటాం. కానీ యంగ్ హీరోయిన్స్ కి ఏమాత్రం తగ్గకుండా ముద్దుగుమ్మ మలైకా అరోరా యొక్క ఫోటోలు ఎక్కువగా మ్యాగజైన్‌పై చూస్తూ ఉంటాం. తాజాగా ఈమె మసాలా అనే మ్యాగజైన్ కోసం ఇచ్చిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. పాతికేళ్ల పడుచు హీరోయిన్ మాదిరి మసాలా కవర్ ఫోటోలో మలైకా కనిపిస్తోంది అంటూ అభిమానులతో పాటు అంతా కూడా కామెంట్స్ చేస్తున్నారు.



సాధారణంగా మూడు పదుల వయసులోనే హీరోయిన్స్‌ను చూడలేం. కానీ మలైకా అయిదు పదుల వయసు దాటి ఒక ఏడాది అయినా ఇప్పటికీ ఇంకా ఇంత అందంగా ఉండటం చాలా ఆశ్చర్యాన్ని కలిగించే విషయం అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయి అందంగా కనిపించడంకు కారణం ఏంటా అని చాలా మంది ఈమెను ప్రశ్నిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో మలైకా అరోరా అందాల ఫోటోలు తాజాగా ఈమె మసాలా కవర్ ఫోటో కోసం ఇచ్చిన ఫోటో షూట్‌లో సింపుల్ హెయిర్ స్టైల్‌తో అలరించింది. అంతే కాకుండా ఆకట్టుకునే అందమైన ఔట్ ఫిట్‌ను ధరించడం ద్వారా మలైకా అరోరా యంగ్ హీరోలకు కాంపిటీషన్‌గా నిలిచింది. క్లీ వేజ్ షో తో మతి పోగొడుతున్న మలైకా అరోరా కవ్వించే విధంగా ఫోజ్ ఇవ్వడం ద్వారా అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ను ఈమె సొందం చేసుకుంది. ఈమె ఇప్పటికీ ప్రతి రోజు గంటల తరబడి వర్కౌట్స్ చేస్తూ ఉంటుంది. అందుకే ఈమె ఇంత అందంగా, ఫిజిక్‌గా ఉంటుంది అనడంలో సందేహం లేదు. ఆకట్టుకునే అందంతో పాటు, ఈమె ఫోటో జెనిక్ ఫేస్ కావడం వల్ల అభిమానులు ఎప్పుడు ఈమె ఫోటోలు షేర్ చేసినా తెగ లైక్ చేస్తూ షేర్ చేసి వైరల్ చేయడం మనం చూస్తూ ఉంటాం. ంటలవతీబితిబవఎవనిబి బాలీవుడ్‌లో మోడల్‌గా మలైకా ఎంట్రీ మహారాష్ట్రలోని థానేలో జన్మించిన మలైకా అరోరా చెంబూర్‌లోని స్వామి వివేకానంద పాఠశాలలో చదువుకుంది. ఆ తర్వాత పెద్దగా చదువుకోకుండానే మోడలింగ్ పై దృష్టి సారించింది. మలైకా 11 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు తల్లిదండ్రులు విడి పోయారు. ఇద్దరి నుంచి మలైకా దూరంగా ఉండాలి అనుకుంది. ఆ సమయంలో ఆమె మనస్థత్వం అత్యంత సున్నితంగా ఉండేదట. తన తల్లి వద్ద పెరిగినప్పటికీ ఎక్కువగా ఒంటరి జీవితంను సాగించాను అని పలు ఇంటర్వ్యూల్లో మలైకా చెబుతూ ఉంటుంది. తల్లి క్రైస్తవురాలు కావడంతో ఆమె ఎక్కువగా క్రిస్టియన్ పద్ధతులను పాటిస్తుందని అంటారు. అలాగే ఆమె తండ్రి పంజాబీ హిందూ కావడంతో ఆమె హిందూ సాంప్రదాయాలను నమ్ముతుంది. సినిమాలకు దూరంగా ఉంటున్న మలైకా ఆ మధ్య ఒక యంగ్ హీరోను రెండో పెళ్లి చేసుకోబోతుందనే వార్తలు వచ్చాయి. కానీ ఆ యంగ్ హీరోతో బ్రేకప్ కావడంతో పెళ్లి క్యాన్సల్ అయినట్లు తెలుస్తోంది.

## అతన్ని సరిగ్గా గుర్తించట్లేదే!

సినీ రంగంలో ఎవరికెప్పుడు ఎలాంటి గుర్తింపు వస్తుందో చెప్పలేం. కొంత మంది టాలెంట్ మొదటి అవకాశంతోనే అందరూ గుర్తిస్తే ఇంకొంత మంది మాత్రం ఆ గుర్తింపు కోసం ఎంతో కాలం వేచి చూడాల్సి ఉంటుంది. ఎప్పటికప్పుడు తమ టాలెంట్ తో సత్తా చాటుతున్నా అదృష్టం కలిసిరాక వారికి రావాల్సిన గుర్తింపు రాదు. ఇండస్ట్రీకి వచ్చిన చాలా మంది ఈ ప్రాబ్లమ్ ను ఫేస్ చేస్తుంటారు. యాక్టర్ అన్న తర్వాత ఎంత చిన్న పాత్రలో నటించినా సరే తమ పాత్రకు గుర్తింపు రావాలని కోరుకోవడం కామన్. అయితే కోరుకున్న ప్రతీ పాత్రా గుర్తింపు అందుకోలేదు. రీసెంట్ గా టాలీవుడ్ లో రిలీజైన లిటిల్ హార్ట్స్ సినిమాకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమా గురించి కేవలం సాధారణ ఆడియన్స్ మాత్రమే కాకుండా సెలబ్రిటీలు కూడా ప్రశంసలు కురిపిస్తున్నారు. సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్న లిటిల్ హార్ట్స్ టీమ్ అయితే లిటిల్ హార్ట్స్ సినిమా గురించి వస్తున్న ప్రతీ ప్రశంసకూ సినిమాలో వర్క్ చేసిన ప్రతీ ఒక్కరూ అర్హులే. లీడ్ రోల్ లో నటించిన మౌళి నుంచి డైరెక్టర్ సాయి మార్తాండ్, ఇతర టీమ్ మొత్తం ఈ సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్నారు. కాగా లిటిల్ హార్ట్స్ సినిమాలో మంచి క్యారెక్టర్ చేసినప్పటికీ తన పాత్రకు రావాల్సినంత గుర్తింపు రాని నటుడు జై కృష్ణ. మౌళితో సమానంగా స్క్రీన్ టైమ్ లిటిల్ హార్ట్స్ లో హీరో ఫ్రెండ్ గా కనిపించిన జై కృష్ణ సినిమా మొత్తం మౌళితో ఈక్వల్ గా స్క్రీన్ ను షేర్ చేసుకున్నారు. ఆన్ స్క్రీన్ లో వారిద్దరి కెమిస్ట్రీ చాలా బాగా కుదిరింది. సినిమాలో మౌళి, జై కృష్ణ కాంబినేషన్ చాలా కాలం వరకు గుర్తుండిపోతుంది. లిటిల్ హార్ట్స్ లో జై క్యారెక్టరైజేషన్ ను డెవలప్ చేసిన



విధానం, ప్రతీ సీన్ లోనూ అతను కామెడీని పండించిన వైనం చాలా హుందాగా ఉంది. గతంలో ఉప్పెన సినిమాలో నటించిన జై అంతేకాదు, సినిమా మొత్తంలో అతని ఎక్స్‌ప్రెషన్స్, డైలాగ్ డెలివరీ, అతని భాష, సినిమా మొత్తం హీరోకు అతనిచ్చిన సపోర్ట్ చాలా బావున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే లిటిల్ హార్ట్స్ కు జై కృష్ణ సెకండ్ హీరో. సినిమాలో అతని రోల్ బావుందంటున్నారు తప్పించి అతనికి రావాల్సిన గుర్తింపు మాత్రం ఇంకా దక్కలేదనే చెప్పాలి. గతంలో జై కృష్ణ ఉప్పెన సినిమాలో కూడా యాక్ట్ చేశారు. దాని కంటే ముందు పలు షార్ట్ ఫిల్మ్ తో పాటూ మౌళితో కలిసి చాలా ప్రాజెక్టుల్లో వర్క్ చేశారు. మరి లిటిల్ హార్ట్స్ సినిమా తర్వాత అయినా జై కు మరిన్ని అవకాశాలొస్తాయేమో చూడాలి.

## మిరాయ్ లో ఆ సీక్వెన్స్ గూస్ బంప్స్.. తేజ మామూలుగా కష్టపడలేదు!

టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా లీడ్ రోల్ లో రూపొందుతున్న మిరాయ్ మూవీ మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్ గా సినిమాను కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. సినిమాలో తేజ సజ్జా సరసన రితికా నాయక్ హీరోయిన్ గా నటిస్తుండగా.. మరో హీరో మంచు మనోజ్ విలన్ గా కనిపించనున్నారు. శ్రియ శరణ్, జయరామ్, జగపతిబాబు, రాజేంద్ర నాథ్, పవన్ చోప్రా, తాంజా కెల్లర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సెప్టెంబర్ 12వ తేదీన మిరాయ్.. వరల్డ్ వైడ్ గా విడుదల కానున్న విషయం తెలిసిందే.దీంతో ఇప్పటికే మేకర్స్ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. అదే సమయంలో సినిమాను ఓ రేంజ్ లో ప్రమోట్ చేస్తున్నారు. మూవీ క్యాస్టింగ్ అంతా ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. మేకర్సేమో.. వరుసగా ప్రమోషనల్ కంటెంట్ తో సినిమాపై వేరే లెవల్ హైప్ క్రియేట్ చేస్తున్నారు. సినిమాను చూడాల్సిందే అన్న విధంగా బజ్ సృష్టిస్తున్నారు. తాజాగా సినిమాకు సంబంధించిన బిహైండ్ ద సీన్స్ మూడో పార్ట్ ను మేకర్స్ షేర్ చేశారు. ట్రైన్ సీక్వెన్స్ ను వివరిస్తూ బీటీఎస్ వీడియో విడుదల చేశారు. సినిమాలో పెద్ద ఛాలెంజింగ్ సీక్వెన్స్ అని తెలిపారు. కథను మలుపు తిప్పే సన్నివేశం అని కూడా పేర్కొన్నారు. తేజ రిస్క్ చేసి ఇందులో నటించారని వెల్లడించారు. వీడియో చూశాక.. మేకర్స్ చెప్పింది నూటికి నూరు శాతం నిజంలానే కనిపిస్తోంది. హాలీవుడ్ స్టంట్ మాస్టర్ నూంగ్ కొరియోగ్రఫీ చేయగా.. ప్రతి విజువల్ కూడా గూస్ బంప్స్ తెచ్చేలా ఉంది. ట్రైన్ పై షూటింగ్ చేసేందుకు టీమ్ అంతా చాలా కష్టపడినట్లు కనిపిస్తోంది. మంచి అవుట్ పుట్ ఇచ్చేందుకు ఎంతో శ్రమించినట్లు స్పష్టంగా అర్థమవుతోంది. అదే సమయంలో తేజ సజ్జా అయితే ఆ సీక్వెన్స్ లో జీవించినట్లు కనిపిస్తున్నారు.



## దర్శక నిర్మాతల గొడవ.. మంచి సినిమా ఆగింది!

: ప్రముఖ దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ ప్రస్తుతం ధనుష్‌తో 'తేరే ఇష్క్ మే' సినిమాను రూపొందిస్తున్న విషయం తెల్సిందే. వీరిద్దరి కాంబోలో గతంలో వచ్చిన రాంఝనా మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. 2013లో వచ్చిన ఆ సినిమాలో ధనుష్ కి జోడీగా సోనమ్ కపూర్ హీరోయిన్‌గా నటించింది. ఆ సినిమా వచ్చి పదేళ్లు దాటిన తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు వీరి కాంబోలో ఒక మంచి సినిమా రాబోతుంది అంటూ ప్రేక్షకులు తేరే ఇష్క్ మే సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది నవంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా తర్వాత ఆనంద్ ఎల్ రాయ్ తన హిట్ మూవీ తను వెడ్స్ మను ఫ్రాంచైజీలో మూడో సినిమాను తీయాలి అనుకున్నాడు. కానీ రాంఝనా రీ రిలీజ్ సమయంలో ఏర్పడిన వివాదం కారణంగా ఫ్రాంచైజీ మూవీ ఆగిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. రాంఝనా సినిమా రీ రిలీజ్ వివాదం రాంఝనా సినిమాను ఈరోస్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్మించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈ సినిమాను ఈరోస్ సంస్థ రీ రిలీజ్ చేసిన విషయం తెల్సిందే. సినిమా ఒరిజినల్ వర్షన్‌కు రీ రిలీజ్ వర్షన్‌కి కొన్ని మార్పులు చేశారు. ముఖ్యంగా హీరో పాత్ర చివర్లో చనిపోయినట్లు ఒరిజినల్ వర్షన్‌లో ఉంటుంది. కానీ రీ రిలీజ్ వర్షన్‌లో ఏఐ ను ఉపయోగించి హీరో బతికినట్లు చూపించారు. అది ప్రేక్షకులతో పాటు అందరూ వ్యతిరేకించారు. హీరో ధనుష్, దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు సమాచారం ఇవ్వకుండా సినిమాను ఎలా మార్చుతారు అంటూ అప్పటి నుంచి ఈరోస్ సంస్థతో ఆనంద్ ఎల్ రాయ్ ఆగ్రహంతో ఉన్నాడు. సంస్థ ప్రతినిధులపై దర్శకుడు ఆనంద్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడంతో గొడవ కాస్త సీరియస్‌గానే జరిగింది. తను వెడ్స్ మను ఫ్రాంచైజీ ప్లాన్స్ ఇప్పుడు ఆ గొడవ ప్రభావం తను వెడ్స్ మను ఫ్రాంచైజీలో రావాల్సిన మూడో సినిమాపై పడింది. ఇప్పటికే తను వెడ్స్ మను, తను వెడ్స్ మను రిటర్న్ సినిమాలతో వచ్చిన ఆనంద్ ఎల్ రాయ్ తను వెడ్స్ మను 3 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు కథను రెడీ చేసుకున్నాడు. ఈరోస్ ఇంటర్నేషనల్ మూవీస్ బ్యానర్‌లో కాకుండా బయటి బ్యానర్‌లో ఈ ఫ్రాంచైజీ మూవీని చేయాలని దర్శకుడు నిర్ణయించుకున్నాడు. అందుకోసం ప్రీ ప్రొడక్షన్ వర్క్ మొదలు పెట్టాడు. ధనుష్ తో తీస్తున్న తేరే ఇష్క్ మే సినిమా విడుదలైన వెంటనే ఈ ఫ్రాంచైజీ మూవీని మొదలు పెట్టాలని భావించాడు. ఈ సమయంలో నిర్మాణ సంస్థ ఈరోస్ ఇంటర్నేషల్ సంస్థ వారు తను వెడ్స్ మను హక్కులు తమ వద్దు ఉన్నాయి, ఫ్రాంచైజీ మూవీ చేయడానికి వీలు లేదు అంటూ దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్‌కి లీగల్ నోటీసులు పంపించారు.ఆనంద్ ఎల్ రాయ్, ఈరోస్ ఇంటర్నేషనల్ గొడవ బాలీవుడ్‌లో సూపర్ హిట్ చిత్రాలుగా నిలిచిన తను వెడ్స్ మను, తను వెడ్స్ మను రిటర్న్ సినిమాలను ఇష్టపడే వారు ఈ ఫ్రాంచైజీలో మూడో సినిమా వస్తుంది అనే ప్రకటన వచ్చిన వెంటనే ఆసక్తిగా ఎదురు చూస్తూ వచ్చారు. కానీ ఇప్పుడు నిర్మాణ సంస్థ ఈరోస్ వారితో దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్‌కి ఉన్న విభేదాల కారణంగా ప్రాజెక్ట్ మొత్తం పక్కన పడేయాల్సి వచ్చిందని బాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. దర్శకుడికి ఈరోస్ వారికి సయోద్య కుదిరితే తప్ప గురించి పెద్దగా స్పందించలేదు. కనుక ముందు ముందు ఆయన నుంచి వచ్చే స్పందన ఏంటి, తాను రెడీ చేసుకున్న తను వెడ్స్ మను 3 సినిమా కథను ప్రాంచైజీలో భాగంగా కాకుండా బయట తీస్తాడా లేదా కొత్త సినిమా మొదలు పెడుతాడా అనేది చూడాలి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**